ఆయుర్వేద ఇంజెక్షన్లు
అఖిల భారత ఆయుర్వేదిక్ కాంగ్రెస్‌వారిచే బంగారు పతకము లివ్వబడినవి.
వివరములకు వ్రాసి తెలిసికొనండి.
The Apollo Pharmaceutical Works Ltd.,
Pratapganj, Baroda.

ఆంధ్రపత్రిక

మదరాసు రేసులు
1947-48
13-12-1947 తేది శనివారము
మద్రాసు కవ

The Andhra Patrika, Madras. } Regd No. M. 1118. Vol 34 No 231 FRIDAY 12t DECEMBER 1947 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

'కంట్రోలు రద్దువిధానం విఫలమైతే తిరిగి అతి కఠినంగా అమలుచేస్తాం'

పంటదారులకు, వ్యాపారస్థులకు ఆహారశాఖామంత్రి తీవ్ర హెచ్చరిక

ప్రభుత్వ నూత్న విధానాన్ని వివరిస్తూ అధినివేశ శాసనసభలో రాజెన్‌బాబు ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 10: భారత అధినివేశ ప్రభుత్వ నూత్న ఆహారధాన్యవిధానం ఫలితంగా తరుగు ప్రాంతాల్లో ధరలు ఒక ప్రమాణానికి రాగలవనీ, మిగులు ప్రాంతాల్లో అదేప్రమాణానికి పోగలవనీ తాము ఆశిస్తున్నట్లు ఆహారశాఖామంత్రి డా॥ రాజేంద్రప్రసాద్‌గారు ప్రభుత్వనూత్న విధానాన్ని అధినివేశ శాసనసభలో వివరిస్తూ ప్రకటించారు. అన్నిపక్షముల సహకారంతో ఈ విధానం ఫలప్రదం కాగలదనే విశ్వాసాన్ని వెల్లడించి, ఈ నూత్నవిధానం విఫలము కావడమే జరుగుతే బిగువైన కంట్రోల్సును తిరిగి విధించడం వినా ప్రభుత్వానికి శరణ్యంలేదని హెచ్చరించారు. ఇందువల్ల ప్రయివేటు వ్యాపారం అనేది పూర్తిగా అంతరించిపోగలదన్నారు.

ఏ కారణంగానైనా అవసర, అసాధారణ పరిస్థితులు ఏర్పడితే ఆ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తగిన చర్యలను ఇప్పుడే తీసుకుంటూ ఉన్నప్పటికినీ, కంట్రోలువిషయంలో తిరిగి ప్రతీఘాతచర్యల తీసుకోనవలసిన అవసరం ఉందదనే తాము భావిస్తున్నామని ప్రకటించారు.

ఉపన్యాసారంభంలో ఆహారశాఖామంత్రి కంట్రోల్సు చరిత్రను వివరించారు. యుద్ధం ముగింపుకావడంతో కంట్రోల్సును రద్దుచేయడానికి వీలవుతుందని ఆశించగా, పద్దాభావం. రాదితర హేతువుల వల్ల పంటలు పూర్తిగా పోయినందున రేషనింగుసు రద్దుచేయడం సాధ్యంగాకపోగా రేషనింగ్‌ను అదనపు ప్రాంతాలకు విస్తరింపచేయవలసి వచ్చిందని రాజెన్‌బాబు ప్రకటించారు. 1944లో 2 కోట్ల 60 లక్షలమంది మాత్రమే ఈ రేషనింగ్ కింద ఉన్నారనీ కాని 1947 వ సంవత్సరంలో విభజనకు పూర్వం 17 కోట్ల 10 లక్షల భారతీయులకు రేషనింగ్ వర్తింపచేయవలసి వచ్చిందనీ వీరు వెల్లడించారు.

"పెద్దలకు ఒకపాను ఆహారం, పిల్లలకు అరపాను ఆహారం, శారీరిక కష్టంచేసే కార్మికులకు అదనంగా అరపాను ఆహారం ఇవ్వడంతో అసలు రేషనుపద్ధతి ప్రారంభమైంది. ఈ రేషనుప్రమాణాన్ని అలాగే ఉంచడం సాధ్యంగాక 1946 లో ఈ

(8-వ పేజీ చూడుడు)

'నూతన ఆహారవిధానమును జయప్రదము గావింపుడు'

డా॥ రాజేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 10: 'భారత ప్రభుత్వమువారి నూతన ఆహారవిధానమును జయప్రదము గావించుటలో అందరు తోడ్పడవలెను' అని నేటిరాత్రి ఆహారశాఖామంత్రి డా॥ రాజేంద్రప్రసాద్‌గారు రేడియోలో ప్రసంగించుచు భారత మహాజనులకు విజ్ఞప్తి గావించిరి.

'యుద్ధకాలంలో కంట్రోలు అవసరమయ్యెను. ఎప్పుడో ఒకప్పుడు అది అంతము కావలసియున్నది. క్రమక్రమముగా దానిని అంతమొనర్చి మామూలు జీవితమునకు మరలు నిర్ణయము గావింపబడినది. మామూలు పరిస్థితులను సెలకొల్పుటలో తోడ్పడుట ప్రతివాని కర్తవ్యమైయున్నది. ఇదివరలో నేను గావించియుండిన విజ్ఞప్తులను అందరు మన్నించి నట్లే ఈవిజ్ఞప్తిని గూడ మన్నించెదరని ఆశించుచున్నాను' అని డా॥ రాజేంద్రప్రసాదు గారనిరి.

డా॥ రాజేంద్రప్రసాద్‌గారు మొదట హిందీలోను, తరువాత ఆంగ్లములోను మాట్లాడిరి. (అ. ప్రె)

పర్షియా రాజకీయాలలో విషమ పరిస్థితి

ప్రధాని ఘవాంసుల్తానేపై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ మజ్లిస్ తీర్మానం

టెహరాన్, డిసెంబరు 10: ప్రధాని ఘవాంసుల్తానేపై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ, యీరోజు సమావేశంలో మజ్లిస్ (పరిష్యా పార్లమెంటు) తీర్మానించింది. విశ్వాసరాహిత్య తీర్మానం నెగ్గిన వెంటనే ఘవాంసుల్తానే శాసన సభా భవనం నుంచి నిష్క్రమించాడు. పార్లమెంటరీ విధానాన్ననుసరించి, యిక ఘవాం తన ప్రధాని పదవికి రాజీనామా నివ్వడం వినా వేరు గత్యంతరంలేదు.

ఘవాం మంత్రివర్గంలో 9 మంత్రులు తప్ప మిగతా వారం తా కడచిన వారం రాజీనామా నివ్వడం పరిష్యా రాజకీయాలలో యీవిషమస్థితి యింత త్వరగా దాపురించింది.

తనపై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదింపబడి నెగ్గితేనే తన ప్రధాని పదవికి రాజీనామా నిస్తాను, అని ఘవాం లోగడ స్పష్టంగా చెప్పాడు. 1946 పెట్రోల్ ఒడంబడికను పరిష్యా ఆమోదించాలనే కోరికను పునరుద్ఘాటిస్తూ రష్యా కొత్తగా ఒక తాఖీదుపంపిన తర్వాత ఘవాంసుల్తానే యీతాఖీదును గురించి బ్రాడ్‌కాస్టు ఉపన్యాసంచేశాడు. వెంటనే మంత్రివర్గం సభ్యులు చాలామంది రేమ పదవులకు రాజీనామా నివ్వడం సంభవించింది. విశ్వాసరాహిత్య తీర్మానంనెగ్గి శాసన సభా భవనంనుంచి నిష్క్రమించేముందుగా, ఉత్తర అజర్బైజాన్ రాష్ట్రంలో సెపరేటిస్టు ఉద్యమాన్ని అణచుటకు తానవలంబించిన చర్యలను గురించి ఘవాం పార్లమెంటుకు నొక్కి చెప్పాడు.

బొంబాయి, డిసెంబరు 10: మితవాద పక్షనాయకుడు సర్ చిమన్‌లాల్ సెటల్వాడుగారు నేటి మధ్యాహ్నము కాలధర్మమునొందిరి. వీరి వయస్సు 83. ఇంగ్లండులో జరిగిన రౌండుటేబిలు సభకు వీరు ప్రతినిధిగా వెళ్లియుండిరి. బొంబాయి విశ్వవిద్యాలయోపాధ్యక్షులుగా నుండిరి.

ఇండియా తూర్పు సరిహద్దు రక్షణ

కలకత్తా, డిసెంబరు 11: భారత దేశరక్షణ శాఖామంత్రి సర్దార్ బలదేవ సింగ్ రేపు విమానం మీద ఇక్కడికి వస్తాడు.

ఇండియా యూనియన్‌కూ తూర్పు పాకిస్తాన్‌కూ ఉన్న దీర్ఘ సరిహద్దును కాపలా కాయడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయవలసిందని రక్షణ శాఖామంత్రిని కోరడానికి పశ్చిమ బెంగాలు ప్రజాసీకంలోని వివిధవర్గాలకు చెందిన ప్రముఖ ప్రతినిధులు ఆయనవద్దకు రాయబారం వెళ్ళనున్నారు.

ఇండియా యూనియన్‌కు తూర్పు పాకిస్తాన్‌కు ఉన్న సరిహద్దు పొడవు 500 మైళ్ళు. నదుల రూపంలోగాని పర్వతాల రూపంలోగాని ఈ సరిహద్దు బెంబడి ప్రకృతి కల్పించిన సహజరక్షణ లేవీ లేవనీ, అందువల్ల ముందుగానే జాగ్రత్తపడి తగిన కట్టుదిట్టాలు చేసుకోడం ఎందుకైనా మంచిదనీ, పశ్చిమ బెంగాలు నాయకులు కొందరు ఇటీవలనే ఢిల్లీ వెళ్ళి సర్దార్ పటేలుగారు కూడా వినతి చేసుకొనివచ్చారట.

సర్దార్ బలదేవ్ సింగ్ వద్దకు రాయబారం వెళ్లనున్న నాయకులు ఈ ప్రతిపాదనలు చేయబోతున్నారు.

(1) "సరిహద్దు సాయుధదళం" పద్ధతిన పశ్చిమ బెంగాలు ప్రభుత్వము కూడా తమ సరిహద్దు రక్షణకు పోలీసు పటాలాలను సమీకరించాలి.

(2) బెంగాలు యువకులు అవసరము వచ్చిన వెంటనే సైనికదళంలో చేరడానికి వీలుగా, కేంద్ర ప్రభుత్వం పౌరయాన కంపెనీల ద్వారానూ, క్లబ్బుల ద్వారానూ యువకులకు విమాన చోదనలోనూ, విమాన సంరక్షణలోనూ శిక్షణ ఇప్పించాలి.

(3) కుంజ్రూ కమిటీ నివేదిక ననుసరించి, విద్యార్థులకు కాలేజీలలోనూ స్కూళ్ళలోనూ మిలిటరీ శిక్షణ ఇప్పించవలసిందని కలకత్తావిశ్వవిద్యాలయం వారికి కేంద్ర ప్రభుత్వం సిఫార్సు చేయాలి.

(యు. పి. ఐ)

అమెరికా భారతదేశాల మైత్రి ఒడంబడిక ఏర్పాటు

ఢిల్లీలో సంప్రతింపులు ప్రారంభమైనవని అమెరికన్ రాయబారి గ్రాడీ ప్రకటన

(అమెరికన్ యునైటెడ్ ప్రెస్)

బొంబాయి, డిసెంబరు 10: అమెరికా - భారతదేశాలు మైత్రి ఒడంబడిక చేసుకోవడానికి సంబంధించి రెండువారాల క్రితం ప్రాతిపదిక సంభాషణలు న్యూఢిల్లీలో ప్రారంభమైనవని భారత అధినివేశంలో అమెరికా రాయబారిగా ఉంటున్న డాక్టర్ హెన్రీ యఫ్. గ్రాడీ నేడు వెల్లడిచేశారు.



నిన్న అమెరికా ప్రజాప్రతినిధుల సభలో ఇమాన్యుయల్ సెల్లర్ భారతదేశముతో వాణిజ్య మిత్ర సంబంధ ఒడంబడికను చేసుకొనుటకు అమెరికా వెంటనే చర్యతీసుకోవాలని ఉద్ఘాటించాడు. సెల్లార్ హెచ్చరికకు సమాధానముగా డాక్టర్ గ్రాడీ ఈప్రకటన చేశారు. ఢిల్లీ, కరాచీలలో ఉన్నతమ రాయబారులకు ఇలాంటి ఒడంబడిక కుదుర్చుటకు సేవియమై ఆ యా ప్రభుత్వాలతో సంప్రతింపులు జరుపవలసినదిగా తాము ఆదేశముల పంపితిమని అమెరికన్ ప్రభుత్వ శాఖాధికారులు యునైటెడ్ ప్రెస్ విలేఖరికి తెలియజేశారు.

డాక్టర్ గ్రాడీ ఈ సంప్రతింపుల స్వరూపమును చర్చిస్తూ అమెరికన్ యునైటెడ్ ప్రెస్ విలేఖరితో ఇలా చెప్పారు: భారతదేశ స్వాతంత్ర్యాన్ని పొంది నాలుగు మాసాలే అయింది. ఈ నాలుగుమాసాల్లో అధినివేశప్రభుత్వం భారతదేశానికి సంబంధించిన ప్రధాన అంతర్జాతీయ సమస్యలెన్నింటినో విచారింపవలసి వచ్చింది. అయినప్పటికీ అమెరికా, భారత అధినివేశమైత్రి ఒడంబడికకుగాంచి రెండువారాల క్రితం సంప్రతింపులు ప్రారంభమైనవి. అమెరికన్ రాజకీయశాస్త్రవారు ఒకముసాయిదాను తయారుచేశారు ఉన్నారుకూడా."

డాక్టర్ గ్రాడీ కేవు అమెరికా పెట్టుబడులు ప్రస్తుతం ప్రదేశ వాణిజ్యమహా సభలో పాల్గొంటున్న భారత అధినివేశ వాణిజ్యశాఖామంత్రి సి. రాజగోపాలాచారి గారు వాషింగ్టన్ రాగల అవకాశాలు తమ ఒడంబడికకు సంబంధించి చర్చించగలమని గ్రాడీ ప్రకటించారు. "మనమధ్య ఒడంబడిక కుదుర్చుకొనుటకేగాక చాలా ప్రముఖ, ప్రధాన విషయం ఒకటి చర్చించి అత్యంత స్థాయిలో విచారింపవలసి ఉన్నదని" అని డాక్టర్ గ్రాడీ హెచ్చరించారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 10: హైదరాబాదు సంస్థానకాంగ్రెస్ అధ్యక్షులు స్వామి రామానంద తీర్థగారు నేడు సంస్థానశాఖామంత్రి లాయక్ అలీగారిని కలిసికొని మాట్లాడిరి.

నూత్న విధానంపై మంత్రివర్గంలో ఏకాభిప్రాయం లేదని రాజెన్‌బాబు

కంట్రోల్సును తొలగించడంవల్ల ఘోర ప్రమాదమేర్పడునని శాసనసభ్యులహెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 10: ఈవేళ ఇండియా ప్రజావరిషత్తులో ఆహారపదార్థాలమీద కంట్రోలు తొలగించే విషయమై ప్రభుత్వం చేసిన నిర్ణయంపై తీవ్రవాగ్వివాదాలు జరిగినవి. చాలామంది సభ్యులు, కంట్రోలు తొలగిందటంవల్ల ధరలు తగ్గుతవనుకోటం పొరపాటనీ, ఆహారం సమృద్ధిగాగల దేశాల్లోనే కంట్రోళ్ళు వుండగా, ఇండియావంటికొరత దేశాల్లో దానిని తొలగించటం ఆత్మహత్య చేసుకొన్నట్లేననీ, ధరలు విపరీతంగా పెరిగి దైనా పరిస్థితులే ఇక్కడ కూడా రాగలవనీ హెచ్చరించారు. కొందరు, ప్రభుత్వం దీనివల్ల లాభం వుంటుందేమో పరీక్షించటం తప్పుకాదుకాని, అవాంతర పరిస్థితుల్లో ఉపయోగపడే నిమిత్తం, ఆహార నిలవలను వుంచుకుని ఆ తరవాతనే కంట్రోళ్ళను తొలగించటం అవసరమని సూచించారు. ఆహారమంత్రి డా॥ రాజేంద్రప్రసాద్ జవాబిస్తూ, అంత

(8 వ పేజీ చూడుడు)

అట్లీతో సమాలోచనకు నెహ్రూ లండన్‌ప్రయాణం

(అమెరికన్ యునైటెడ్ ప్రెస్)

అలహాబాద్, డిసెంబరు 10: బ్రిటిషుప్రధాని అట్లీ ఆహ్వానాన్ని అంగీకరించి భారత అధినివేశ ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ మాసాంతంలోగానీ, లేక జనవరి మాసారంభంలోగాని లండన్ వెళ్ళనున్నారని రూఢిగా తెలుస్తున్నది. పండిత్ నెహ్రూ లండన్ ప్రయాణం అత్యంత ప్రధానమైనదిగా స్థానిక రాజకీయవర్గాలు భావిస్తున్న వి. బ్రిటన్-భారత అధినివేశముల భవిష్యత్సంబంధాలగురించిన్నీ, భారత-పాకిస్తాన్ అధినివేశాల సంబంధాలు, కాశ్మీరు పరిస్థితి గురించిన్నీ నెహ్రూ, అట్లీ చర్చిస్తారని కూడా తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, డిసెంబరు 10: ఇండియా ఆధీనస్థానాల మిత్రబంధములను దృఢపరుచుటకు గాను రాయబారులను మార్చుకొనవలసిందిగా ప్రభుత్వములు నిర్ణయించినట్లు ఒక ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది. (అ. ప్రె)

ప్రాన్సు, రష్యా, రాజకీయ సంబంధాల క్లిష్టస్థితి

రష్యన్ తాఖీదు పరిశీలించడానికి ఫ్రెంచి ప్రభుత్వ తిరస్కృతి

ప్యారిస్, డిసెంబరు 10: ఫ్రాన్సుతో తమ వాణిజ్య సంప్రదింపులను తెగతెంపులు చేసుకొంటూ, తమదేశంలోఉన్న ఫ్రెంచి రిపాట్రియేషన్ సంఘ శ్యులను బహిష్కరిస్తూ సోవియట్ ప్రభుత్వం నిన్న మాస్కోలోని ఫ్రెంచి రాయబారికి అందజేసిన తాఖీదును పరిశీలించడానికైనా ఫ్రెంచిప్రభుత్వం నిరాకరించింది. ఈ తాఖీదులోని పదజాలం చాలా కటువుగా ఉన్నదనీ, దీనిని వెంటనే సోవియట్ ప్రభుత్వానికి తిరిగి పంపివేయాలని మాస్కోలోని తమ రాయబారికి ఫ్రెంచిప్రభుత్వం కబురుచేసింది.

సోవియట్ తాఖీదు అవమానకారణీయంగానున్నదని తరువాతి రష్యాను బట్టిచూడగా, ఫ్రెంచిప్రభుత్వం నిందించుటచేత, ఉభయదేశాలమధ్య సంబంధాలు మరింత విషమించాయి. ఈ తాఖీదు తిరస్కరించడం సరియైనదంగా ఉభయదేశాల రాయబారి సంబంధాలు జరుపుతూ వచ్చిన స్థానకారుల పరిస్థితి యేర్పడింది. అన్యోన్య విషయాలపైనే సోవియట్ ఆక్షేపణలు ఆధారపడి ఉన్నాయని, పైగా తాఖీదులోని పదజాలం చాలా అసభ్యకరంగా ఉన్నాయని అంగీకరించేటప్పుడే యీ తాఖీదును పరిశీలించడానికైనా ఫ్రెంచి ప్రభుత్వం యిష్టపడలేదు, ఫ్రెంచి విదేశాంగ కార్యాలయోద్యోగి ఒకరు తెలియజేశారు

కమ్యూనిస్టుల అధ్వర్యాన దేశవ్యాప్తంగా సాగిన సమ్మె విఫలంకావడం రష్యాకు గానే, ఉభయదేశాల రాజకీయ సంబంధాలలో యీ పతిష్టంభిన సంభవించింది. ప్రభుత్వ జత్తిశిగ్ బాపోహామని, సమ్మె సాగిస్తున్న కార్మికులంతా తిరిగి తమ తమ పనులలో ప్రవేశించారు. కార్మికుల సమ్మె ఉపద్రవంనుండి బయటపడగలిగినప్పటికి, బ్రహ్మాండమైన ఆర్థిక రాజకీయ పరిణామములు యింకా ఫ్రెంచి ప్రభుత్వం యెదుర్కోవలసియే ఉన్నది.

ప్రభువులసభ కాలహరణాధికారం పరిమితికి బిల్లు

లండన్, డిసెంబరు 10: ప్రభువుల సభకు ఏ బిల్లునైనా శాసనంకాకుండా నిరోధించే అధికారం ఉన్నదనీ; ఈ కాలహరణాధికారాన్ని ఒక ఏడాదికి పరిమితంచేస్తూ బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును కామన్సుసభ నిటిరాత్రి ఆమోదించింది.

బిల్లును తిరస్కరించవలసిందిగా ప్రతిపక్షంవారు ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది. సవరణకు అనుకూలంగా 186 వోట్లు ప్రతికూలంగా 340 వోటు వచ్చినవి. అనంతరం, బిల్లును తృతీయ పర్యాయం అవగా కట్టుబడిపోతిగా ప్రతిపాదించి ఆమోదించడం కూడా జరిగింది.

ఎం. అండ్ ఎస్. ఎం. రెల్వే.

1890 సంవత్సరపు ఇండియన్ రైల్వేస్ ఆక్టు IX లోని సెక్షనులు 55 & 56 ప్రకారము వేలము అమ్మకపు నోటీసు

రైల్వేకు యివ్వవలసిన యావస్తు బాకీలు చెల్లించి కక్షపైనిలుచుగా డెలివరీ తీసుకొనకపోయినవీ, సాట్టు కొటారుస్సువద్ద 29-12-1947 తేది సాయంత్రము 3 గంటలకు, బహిరంగ వేలము ద్వారా క్రింద వివరించిన సరుకులు అమ్మబడు నని యిందుమూలముగా ప్రజలకు తెలియపరచబడినది. కొనవలసినవారు, సరకు మీ తెగము నుంచి చెల్లింపులు త్రిప్తిపడుటకుగాను సాట్టు కొటారుస్సు వద్దకు ఏజంటుకు ముందుగా తెలియజేసి, నిమయములోపల సరకును పరీక్షించుకొనవచ్చును. సాట్టు కొటారుస్సు ఏజంటుకు అట్టి పరిశీలనకు అనుమతిఇవ్వవలసినదిగా ఇన్‌స్ట్రక్షన్సు యివ్వడమైనది

కలకత్తా వారి వివరములు: 2 కట్టలు గ్రేప్ చేసిన చర్మము.
ఇన్‌వాయిస్ 57 అఫ్ 3-8-47
పూసకొప్పత్తి నోడ్డుమీద సాట్టు కొటారుస్సు.

సూత్రము	... 5 మణుగుల 15 శేర్లు.
పంపిన వారి పేరు	... ఎం. అండ్. ఎస్. ఎం. రేల్వే.
కక్షపైనీ పేరు	... "పెల్టు"
సరకులు	... తోక్కము చెప్పించవలెను.

పాడివేయ్యక, ఏ కారణాలవల్ల గాని, మినాకిలో గాని, విషయములో గాని పొరపాట్లయినా, మరమైనాగాని, కలుగోలుదారు డబ్బు చెల్లించకుండా ఉండడానికి సరకు తీసుకోకుండా ఉండడానికి వీల్లేదు.

సదరాము,
10-12-1947. } చీఫ్ కమర్షియల్ మేనేజరు.

గురువుల పంచాంగం

సర్వజిత్ సంవత్సరం కార్తీక మాసం అమావాస్య 1947 సంవత్సరం డిసెంబరు 12 శుక్రవారం తిథి: అమావాస్య సా 6.25 త్యజ్య రా 1.40 నే పాడ్యమి 6.58 ఉ

మార్గశిరమాసము

శుక్ల ప్రథమ డిసెంబరు 13 శనివారం శ్రీ ప్రథమ రా 8.11 తూ రాశి 29 నక్షత్రం ప 9.57 ల 11.39 కు.



ఆంధ్ర పత్రిక

సర్వజిత్ సంవత్సరం కార్తీక మాసం అమావాస్య శుక్రవారము

ఆహార విధానము

ఆహారపదార్థములపై క్రమక్రమముగా కంట్రోలును రద్దు చేయదలచిన భారతప్రభుత్వ నిర్ణయము, హర్షింపదగిన దనుటకు వీలు లేదు. ప్రభుత్వమునకు కూడ తమనిర్ణయమునందు సంపూర్ణ విశ్వాసమున్నట్లుకనుపడుట లేదు. తీవ్రాందోళనతో కూడిన ఆలోచనానంతరం, "కొంతసందిగ్ధమనస్సుతోనే ఈ నిర్ణయమునకు వచ్చి" నట్లు వారి ప్రకటనే తెలియజేయుచున్నది. అంతేకాక, వారవలంబించదలచిన ఈ నూతన విధానమునకు, రాష్ట్రమంత్రులందు, చివరకు కేంద్రప్రభుత్వ మంత్రులందు కూడ ఏకాభిప్రాయము లేదని తెలియవచ్చినది. అనలు కంట్రోలు విధానమునకు సహజముగా విముఖతయున్నట్లు కూడ వ్యక్తమవుచు లేదు.

అయితే ఇపుడవలంబించదలచిన విధానమునకుమూలమేమిటి? "నేకరణ, రేషనింగు, దిగుమతుల విషయమున అనేకసమస్యలు ఎదుర్కొనవలసి వచ్చినది. దీనివల్ల అన్నితరగతుల ప్రజలందు అసంతృప్తి పెరిగినది. ప్రభుత్వమునకు ఎక్కువ శ్రమను కలుగచేయుటతప్ప నేకరణ ఫలించుట లేదు. రేషను పరిమాణము నానాటికి తగ్గి ఎప్పటికప్పుడు భగ్నమగునట్లు కనుపడెను దిగుమతి అవుచున్న ఆహారధాన్యముల విలువ నానాటికి హెచ్చి ఉన్నమారకపు ధరము సన్నగిలిపోవుచున్నది. దిగుమతి అయిన సరకును, సబ్సిడీ ఇచ్చి విదేశములోని కంట్రోలు ధరకు అమ్మవలసివచ్చినది. ఇవన్నీ ఒకదానికొకటి చేరి పరిస్థితి మరింత క్లిష్టమొనర్చినవి. రోజురోజుకు తనకు చుట్టుపేషను తగ్గిపోయి అస్థిరస్థితి ఏర్పడుటే గాక, లభ్యమగుచున్న బియ్యము సరిగలేవు వినియోగదారుడు అసంతృప్తిని జెల్లడించుచున్నాడు. తనకు సరిఅయిన ధరవచ్చుటలేదని వ్యవసాయదారుడు (ఉత్పత్తిదారుడు) విమర్శించుచున్నాడు. తన వ్యాపారము నిర్బంధముగా జరుగుటలేదని, కంట్రోలు అనగా ఎప్పుడూ ఇష్టపడని వ్యాపారస్థుడు అరుచున్నాడు" అని ప్రభుత్వము తెలుపుచున్నది ఈ కారణములు ప్రభుత్వ మవలంబించదలచిన నూతన విధానమునకు మూలము. అయితే ఇంత మంది అనగా అన్నితరగతులవారు అసంతృప్తిని జెల్లడించుటవల్ల, ఒకవిధముగా కంట్రోలుఅవసరమని దృఢపడుచున్నది. ఉత్పత్తిదారులు వర్తకుల అసంతృప్తికి మూలము వారి స్వప్రయోజనము కావచ్చును. ఎటొచ్చి వినియోగదారుడు. పైచెలు తరగతులవారికన్న వీరిచే బహుళసంఖ్య. కంట్రోలు లేదను విధానమును తొలగించుటవల్ల వీరికి జరుగు ఉపకారము ఏమీ కనుపడదు. కొనుగోలు శక్తి యున్న ఏ కొద్దిమందికో తప్ప బహుళసంఖ్యాకులకు ఏమాత్రము ఉపకరింపదు.

తాము వర్ణించిన పరిస్థితి నివారణకు తాము అనుసరించదలచిన విధానము చక్కబరచి ప్రస్తుత స్థితిని రాకుండ తొలగించగలదా అనిం అవిషయమునకూడ ప్రభుత్వమునకు గట్టినమ్మక మున్నట్లు లేదు. "ప్రభుత్వనిర్ణయము కొంత ప్రమాదముతో కూడినదని పూర్తిగా గుర్తింపబడినది." అని వారి ప్రకటనే చెప్పుచున్నది. తెలిసికూడ ఆ పద్ధతిని అవలంబించుటకు కారణము ఈ విధముగ తెలుపుచున్నారు, "కంట్రోలు మూలమున రాని సరకు, కంట్రోలు తొలగిపోవుటతోడనే రాగలదను నమ్మకముతో ప్రస్తుత విధానము అమలుజరుపబడినది." ఈ నమ్మకము ఎంత అనమర్థనీయమైనదో వేరుగ చెప్పనవసరము లేదు. వారనినట్లు "ఆశించిన ఫలితములు రాగలవో లేదో అనుభవమువల్లనే తేలవలసి యుండును." కాని పూర్వానుభవమును మాత్రము మామకో నవసరము లేదా? సరకులోపమును బట్టి కంట్రోలు అమలుజరిగినపుడు ఆలోపస్థితి ఉన్నంతకాలము కంట్రోలు ఉండవలసిన దే కదా? ఆ పద్ధతిని రద్దుచేయుటవల్ల ఎక్కువ సరకు లభ్యమగునమనది కేవలము ఊహాతప్ప, దానికి వేరు ఆధారము కనుబడుటలేదు. అనుభవమునుబట్టి తెలిసికొనదలచిన, ఆ అనుభవము వచ్చులోపల ఎంత ప్రమాదస్థితి ఏర్పడునో ఊహించవలసి యున్నది. "అనుభవము అనునది జ్ఞానమును సంపాదించుటకు ఉపయోగించిన, లండను నగరములోని శిలలకు అక్కడి జ్ఞానప్రకాండు లండరికన్న ఎక్కువజ్ఞానముండవలెను," అన్న బెర్నార్డుషా సూక్తి భారతప్రభుత్వమువల్ల పూర్తిగ వర్తించుచున్నది. కంట్రోలు విరమణతో ధరలు విపరీతముగ పెరిగిపోగలవు. పంచదార అనుభవము ప్రత్యక్షముగనే కనుపడుచున్నది. విదేశములనుండి దిగుమతులను తగ్గించదలచుకొనినపుడు దేశములోని సరకును సద్రమముగ పంచుటకు కంట్రోలు విధానమును పదునుచేసి చక్కబరచవలెను గాని అసలు రద్దుచేయరాదు. కంట్రోలు ఉండుటవల్ల కొంత అసంతృప్తిరహితమైన ఫలితములు రావచ్చును. అది ప్రతిచట్ట విషయమున రాగలదు. కంట్రోలువల్ల అందరికి సంతృప్తికరమైన న్యాయము జరుగరావచ్చును గాని ఎక్కువ మందికి కనీస న్యాయము లభింపగలదు. అంతేకాక ఆపద్ధతి ప్రజాప్రభుత్వ సిద్ధాంతములకు విరుద్ధము కూడ కాదు. సరకు లోపమున్నంతకాలము దానిని తొలగించుట ప్రమాదకరము.

కంట్రోలు రద్దుచేయుటవల్ల ప్రప్రథమమున ధరలుపెరిగి ఆ తరువాత తగ్గిపోవునని భారతప్రభుత్వము నమ్ముచున్నట్లున్నది. ఆ సరకు మంతర కాలములో ధరలను దించవచ్చునని ఆశించుచున్నది. అంతేకాక పరిస్థితులు ప్రమాదించునని తోచిన కంట్రోలును పూర్వము కన్న ఎక్కువ తీవ్రముగ అమలు

[illegible]

శాఖ బిబ్బందిని యథాప్రకారము ఉంచవలసినదని రాష్ట్రప్రభుత్వములకు సూచించినది. ఈ విధముగ జాగ్రత్త పడినందుకు వర్తకులను సరకుల నిలువలగురించి నిబంధన లేర్పరచినందుకు అభినందింపవలసి యున్నది. అయితే ఒక్కసారి కంట్రోలు విధానమును సడలించిన, దానివేగమును ఆపి పరిస్థితిని యథాస్థితికి తెచ్చుట ఎంత కష్టమో వేరుగ చెప్పనవసరములేదు తమనిర్ణయమును సమర్థించుకొనుటకుఆహారసభ్యుడు డా॥ రాజేంద్రప్రసాద్‌గారు గాంధిజీ కూడ కంట్రోలు విధానమునకు ప్రతికూలుడని, "నాకు గాంధిజీతో గలముప్పది సంవత్సరాల అనుభవములోనూ అయన భావన నిజమగుతూ వచ్చినది. నా తర్కము, హేతువాదము తప్పుతూ వచ్చినది. ఈ సందర్భములోకూడ గాంధిజీ భావన అప్రతిహతముగ నుండునని నా ఆశ." అని తెలిపిరి.

ప్రభుత్వనిర్ణయమునకు గాంధిజీ పట్టుదల చాలవరకు కారణమని అందరికి తెలిసినదే. కాబట్టి రాజేంద్రప్రసాద్‌గారు ఆశించినట్లే అందరూ ఆశించెదరు. ఇంతవరకు దిగుమతుల కొరకు వ్యయపరచవలసి వచ్చిన సొమ్మును ఇక మీదట ఉత్పత్తిని అధికము చేయుటకు ఉపయోగింపదలచుట సంతృప్తికరమైన అంశము, నిజముగ ఈ దిగుమతులకు వెచ్చింపబడిన సొమ్మును వ్యవసాయాభివృద్ధికి వినియోగించిన ఆహార విషయమున దేశము స్వయంసమృద్ధముగ నుండుననుటకుసందేహము లేదు.

రెండు కోట్ల పౌండ్ల ప్రాచ్య ప్రజలకు స్వాతంత్ర్యప్రదానం

లండన్, డిసెంబరు 10: 2 కోట్ల 10 లక్షల జనాభాగల రెండు ప్రాచ్యదేశాలకు బ్రిటన్ ఇవాళ సలాంభనంగా శాంతియుత పద్ధతిన స్వాతంత్ర్యప్రదానం జేసింది.

ఉచ్చివాళ్లతో అనేక తీవ్రపోరాటాలు జరిపి, అమియెస్సు సంధిపత్రం మూలంగా 1932 లో సంపాదించిన సింహళద్వీపం నేడు బ్రిటిషు కామన్వెల్తులో అధినివేశ సభ్యుమైన స్వయంపరిపాలక దేశం అయింది.

1946 లో ఇండియాలో కలుపుకొనబడి, దరిబులాను ఒక ప్రత్యేక గవర్నర్ పరిపాలనకింద ఇండియానుంచి వేరు చేయబడినటువంటి బర్మాదేశం జనవరి 4 వ తేదీన కామన్వెల్తుతో సంబంధంలేని ఒక స్వతంత్ర రిపబ్లిక్కు అవుతుంది.

యుగర్లు ప్రభువులతో (పీర్స్) కూడిన ఒక రాయల్ కమిషన్ శాస్త్రోక్తమైన పురాతన సంప్రదాయాన్ని అనుసరించి నేడు పార్లమెంటుగభ్యుల సమష్టి సమావేశంలో ఈ రెండుదేశాల స్వాతంత్ర్యపు బిల్లులకు రాజుగారు అనుమతి ఇచ్చినట్లు ప్రకటించారు.

స్వాతంత్ర్యప్రదానానంతరం, బర్మా సిలోను రెండూ బయటి విషయాలకు సంబంధించి బ్రిటిషు ప్రభుత్వంతో కొన్ని ఒడంబడికలు చేసుకున్నవి.

అధికార ప్రదాన ఫలితంగా ఏర్పడిన ఆర్థిక సమస్యలను పరిష్కరించుకొనే నిమిత్తం ఇవాళ లండన్‌కువచ్చిన బర్మా ప్రధాని థాకిన్, బ్రిటనుతో బర్మా అత్యంత సఖ్యభావంతో మెలగుచుందని వక్కాణించారు.

25 శాతానికి పరిమితమైన విస్ఫోటనాల సింహళద్వీపం నిన్న మొన్నటి వరకూ బ్రిటిషు పరిపాలనాధ్యక్షంగా పరిపాలింపబడుచూ వచ్చింది. 1914 లో సింహళం స్థితిగతులను దర్యాప్తు చేసివచ్చిన సోల్బరీ కమిషనువారి సిఫారసులను పరిశీలించినందాని సింహళానికి నేడు అధినివేశ స్వాతంత్ర్యం పరిపాలనాధికారం ఇవ్వబడింది. [illegible] పరిపాలనాధికారం ఇవ్వబడింది. [illegible] రాజ్యాంగ సంస్కరణలు [illegible] రాజ్యాంగ సంస్కరణలు [illegible] ప్రధానాధికారి [illegible] ప్రదానం [illegible] జరిగింది.

కంట్రోళ్లరద్దుపై అసెంబ్లీలో చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 11: ఆహారంపై కంట్రోళ్లరద్దు విధానంగురించి అసెంబ్లీలో చర్చపై రేపు ఆహారశాఖమంత్రి అవకాశమివ్వబడునని స్పీకర్ నేడు అసెంబ్లీ ఆరంభంలో సభ్యులకు తెలియచేసిరి. విషయం అత్యంత ప్రధానమైనదైనందువల్ల నేడే చర్చజరుపవలెనని నామాదాగారు సూచించిరి. ఎన్నికల శిక్షణ రద్దింపు బిల్లు అత్యవసరమనీ, ఎన్నికలలో జమీందార్లకు రైతులు శిక్షలు నిల్లింపరనీ అందువల్ల ఈ బిల్లు ముందుగా ముగియవలెనని ఆచారియనీ డా॥ సుబ్బరాయన్ చెప్పిరి. ఇస్మాయిల్‌గారు ఆహారశాఖమంత్రి నేడు అసెంబ్లీలో కంట్రోళ్లరద్దు విషయమై ప్రకటనచేసి రేపు చర్చకు అవకాశమివ్వవలెనని సూచించిరి. చర్చ రేపు జరుగుటకు నిర్ణయింపబడింది.

[illegible] యుద్ధకాలంలో ప్రాగ్దక్షిణ ఆసియా దేశాలకు కార్యాలయంఅయిన సింహళద్వీపం ఇంగ్లండుకు మొదట్నుంచీకూడా కీలకమైన సైనిక స్థావరంగా ఉపయోగపడుచూవచ్చింది. ఇకనుంచీ, రెండుదేశాలు అన్యోన్యం హైకమీషనర్లను నియమించుకుంటవి.

బ్రిటిషు కామన్వెల్తులో ఇండియా పాకిస్థాన్లకు అధినివేశ హోదాఇచ్చిన స్థానాలు అర్థబలాన్ని, సింహళ బర్మాలకు మాత్రం అధికారప్రదానంతో సమానస్థానాలు జరిగింది.

స్వతంత్ర పాకిస్థాన్ మధ్య తొలి సంప్రతింపులు

కరాచీ, డిసెంబరు 10: ఇండియా, పాకిస్థాన్లలో స్టెర్లింగు నిలువలకు సంబంధించిన సమస్యలను చర్చించడానికి బ్రిటిష్ ప్రభుత్వం 1948 వ సంవత్సరం జనవరి మొదటివారంలో తన ప్రతినిధులను పంపుతుందని తెలియవచ్చింది.

1948 జనవరి లగాయతూ, జూన్‌మాసాంతంవరకూ విదేశాలకు స్టెర్లింగు నిలువలలోంచి ఎంతమొత్తం విడుదల చేయించుకోవాలి అన్నవిషయమై భారత ప్రభుత్వ ఆర్థికశాఖా ప్రతినిధులకున్నూ, పాకిస్థాన్ ప్రభుత్వ ఆర్థికశాఖా ప్రతినిధులకున్నూ నేడు కరాచీలో తొలిచర్చలు ప్రారంభం అయినవి. ఇండియా పాకిస్థాన్లకు సమిష్టిగా 110 కోట్లస్టెర్లింగు నిలవఉంది. ఈ మొత్తంలోంచి, 1947 జులై నుంచి 1947 డిసెంబరు మాసాంతంవరకూ 6 కోట్ల 50 లక్షల స్టెర్లింగు (అత్యావసరం వస్తేతప్ప వాడుకోడానికి వీల్లేని "వర్కింగ్ బాలెన్సు" కూడా కలుపుకుంటే) విడుదల చేయబడింది. 1947 డిసెంబరు మాసాంతంవరకూ ఇండియా పాకిస్థాన్లు స్టెర్లింగు విషయమై సమిష్టిగా ఏర్పాట్లు చేసుకున్నవి. కాని బదలాయించి, తాము వర్తమాన వ్యాపారం వల్ల ఆర్జించే స్టెర్లింగుకూ, పూర్వార్జిత నిధిలోంచి బ్రిటిష్ ప్రభుత్వం విడుదలచేసే స్టెర్లింగుకూ కూడా రెండు దేశాలు విడివిడిగా ఖాతాలు పెట్టుకుంటవని తెలుస్తున్నది.

ద్రవ్యమారకం కంట్రోలుకు సంబంధించిన కొన్ని వ్యవహార చిక్కులగురించి ప్రస్తుతం ఉభయదేశాలకు చర్చలు సాగుచున్నవి. జనవరిలో స్టెర్లింగునిలవల విషయమై బ్రిటిష్ ప్రతినిధివర్గంతో జరుగనున్న చర్చలలో తాము ఏ వైఖరి అవలంబించాలి అన్న విషయాన్ని గురించికూడా ఉభయరాజ్య ప్రతినిధులు ఆలోచిస్తారు. పాకిస్థాన్ తన వంతుకువచ్చే స్టెర్లింగుతో ప్రధానంగా యంత్రాలు యంత్రపరికరాలు దిగుమతి చేయించుకుంటుంది.

ఈ సంభాషణలలో భారతప్రభుత్వం తరపున, ఆర్థికశాఖా కార్యదర్శి వి. నరహరిరావుగారునూ, ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి బి. కె. నెహ్రూగారునూ పాల్గొంటున్నారు. పాకిస్థాన్ ప్రభుత్వానికి ఈ త్రిదివారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు:—ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి అబ్దుల్ కాదర్; బాంకింగ్, కరెన్సీ సలహాదారు జానెట్కర్, ముంతాజ్ హుసేన్, ఆర్థికసలహాదారు సలహాదారుడు అన్వార్ ఖాన్బాల్‌కరేష్ ఎనుమతి శిస్తు మతి కంట్రోలర్ ఇస్మాయిల్, ఆర్థికశాఖ సహాయ కార్యదర్శి అన్వార్ అలీ. రిజర్వు బాంకుకు చెందిన హెచ్. డి. కేలీ ద్రవ్యమారకానికి సంబంధించిన వ్యవహారములపై ఉభయ ప్రభుత్వ ప్రతినిధులకు సలహా ఇస్తున్నారు.

రెండు కోట్ల పౌండ్ల ప్రాచ్య ప్రజలకు స్వాతంత్ర్యప్రదానం

లండన్, డిసెంబరు 10: 2 కోట్ల 10 లక్షల జనాభాగల రెండు ప్రాచ్యదేశాలకు బ్రిటన్ ఇవాళ సలాంభనంగా శాంతియుత పద్ధతిన స్వాతంత్ర్యప్రదానం జేసింది.

ఉచ్చివాళ్లతో అనేక తీవ్రపోరాటాలు జరిపి, అమియెన్సు సంధిపత్రం మూలంగా 1932 లో సంపాదించిన సింహళద్వీపం నేడు బ్రిటిషు కామన్వెల్తులో అధినివేశ సభ్యుమైన స్వయంపరిపాలక దేశం అయింది.

1948 లో ఇండియాలో కలుపుకొనబడి, దరిబులాను ఒక ప్రత్యేక గవర్నర్ పరిపాలనకింద ఇండియానుంచి వేరు చేయబడినటువంటి బర్మాదేశం జనవరి 4 వ తేదీన కామన్వెల్తుతో సంబంధంలేని ఒక స్వతంత్ర రిపబ్లిక్కు అవుతుంది.

యుగర్లు ప్రభువులతో (పీర్స్) కూడిన ఒక రాయల్ కమిషన్ శాస్త్రోక్తమైన పురాతన సంప్రదాయాన్ని అనుసరించి నేడు పార్లమెంటుగభ్యుల సమష్టి సమావేశంలో ఈ రెండుదేశాల స్వాతంత్ర్యపు బిల్లులకు రాజుగారు అనుమతి ఇచ్చినట్లు ప్రకటించారు.

స్వాతంత్ర్యప్రదానానంతరం, బర్మా సిలోను రెండూ బయటి విషయాలకు సంబంధించి బ్రిటిషు ప్రభుత్వంతో కొన్ని ఒడంబడికలు చేసుకున్నవి.

అధికార ప్రదాన ఫలితంగా ఏర్పడిన ఆర్థిక సమస్యలను పరిష్కరించుకొనే నిమిత్తం ఇవాళ లండన్‌కువచ్చిన బర్మా ప్రధాని థాకిన్, బ్రిటనుతో బర్మా అత్యంత సఖ్యభావంతో మెలగుచుందని వక్కాణించారు.

25 శాతానికి పరిమితమైన విస్ఫోటనాల సింహళద్వీపం నిన్న మొన్నటి వరకూ బ్రిటిషు పరిపాలనాధ్యక్షంగా పరిపాలింపబడుచూవచ్చింది. 1914 లో సింహళం స్థితిగతులను దర్యాప్తు చేసివచ్చిన సోల్బరీ కమిషనువారి సిఫారసులను పరిశీలించినందాని సింహళానికి నేడు అధినివేశ స్వాతంత్ర్యం పరిపాలనాధికారం ఇవ్వబడింది. [illegible] రాజ్యాంగ సంస్కరణలు [illegible] ప్రధానాధికారి [illegible] ప్రదానం [illegible] జరిగింది.

కలకత్తా శాసనసభా భవనాలదగ్గర అల్లర్లు

బెంగాల్ సెక్యూరిటీబిల్లుకు ప్రతిఘటన

కలకత్తా, డిసెంబరు 10: ఈ పేరిపట్టిన బెంగాల్ శాసనసభా భవనాలదగ్గర దౌర్జన్యప్రదర్శనాలు, అల్లర్లు జరిగినవి. వాటిలో ఒకరు మరణించటం, 25 గురు ప్రదర్శకులూ, 5 గురు పోలీసులు గాయపడటం జరిగినది. రాష్ట్రంలో అహాయకరమైన సంస్థలను అణిచివేసేందుకూ దౌర్జన్యవాదాన్ని రూపుమాపి, ఆయుధాలను అక్రమముగా చేర్చకుండా చూచేందుకూ, ప్రభుత్వానికి ప్రత్యేకాధికారాలనిస్తూ మతకలహాల సందర్భంలో ఒక ఆర్డినెన్సు చేయపడింది. ఆ ఆర్డినెన్సును ఒక శాసనంగా చేయాలని ప్రభుత్వం శాసనసభలో బిల్లు ప్రతిపాదించటంవల్ల, బిల్లు వ్యతిరేకులు సమావేశం అవిచేసేందుకు ఈప్రయత్నాలు చేశారు.

సభ్యులను లోనికిపోనీయకుండాపికెటింగు చేస్తూ, రాళ్ళూ విసరుతూ వున్న ఈ ప్రదర్శకులలో 95 మంది పురుషులను, 7 గురు స్త్రీలను అరెస్టుచేశారు. అందులో ఫార్వర్డ్ బ్లాకుకు చెందిన శ్రీమతి మాలవికా దత్తా, ద్వారకేశ మిత్రా, ముస్లిం స్టూడెంట్స్ లీగుకు చెందిన మహమద్ జుబేరీలు కూడా వున్నారు.

ప్రధాని ప్రకటన

ప్రధాని ప్రఫుల్ల చంద్రఘోష్ ఈ విధంగా ప్రకటించాడు: ఈ బిల్లుకు వ్యతిరేకంగా వున్నవారు సక్రమ పద్ధతిలో తమ ప్రతికూలతను నెల్లడించ వచ్చును. శాసన సభ్యులకు స్వయంగా తమ వైఖరిని సచ్చువెప్పి, బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు ప్రయత్నించవచ్చును. కాని నాజీలవలె దౌర్జన్యానికి దిగటం సహించరానిది. ఒక శాసన సభ్యుడిని ప్రదర్శకుల్లో ఒకడు రివాల్వరుతో వెంటపడి తరమటం కూడా జరిగింది. కేవలం 400 మంది ప్రదర్శకుల దౌర్జన్యానికి లక్షలమంది లొంగిపోవటం మనం అనం ప్రజాస్వామ్యానికి స్వస్తి చెప్పవచ్చును" డా॥ రాజేంద్రబాబుకూడా కాంగ్రెస్ అధ్యక్షుని హోదాలో ఇటువంటి విజ్ఞప్తినే చేశాడు.

శరత్ బోసు ప్రకటన

"పట్టు బెంగాల్ సెక్యూరిటీ బిల్లును శాసనంగాచేసే ప్రయత్నాలు శాసనసభలో ఇంకా జరిగితే మొత్తం రాష్ట్రమంతా కూడా అల్లకల్లోలమవుతుంది." అని సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు శరచ్చంద్ర బోస్ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించాడు.

"నవంబరు 21 వ తేదీవరకూ రాష్ట్రంలో అంతటా శాంతంగానే వున్నది. ప్రభుత్వమే ఈ బ్లాక్ బిల్లును శాసనం చేయాలని చూపటంవల్ల ఈపరిస్థితులు ఏర్పడ్డవి. ఈ బిల్లును ప్రతిఘటించేవారంతా అభివృద్ధి నిరోధకులని ప్రధాని ఈమధ్య అన్నాడు. కాని ఈ బిల్లునే ఏ బ్రిటిష్ మంత్రే నాప్రతిపాదిస్తే ఆయన అమంత్రియే అభివృద్ధి నిరోధకుడవుతాడు."

పోలీసులు ఈసందర్భంలో 30 బాష్పగుళికలు పేల్చారు.

ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ఉపసంఘము

అధ్యక్షుడుగా పండిత నెహ్రూ ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబరు 10: దేశమువలం బింపదగిన ఆర్థిక కార్యక్రమమును తయారు చేయ ఏ.ఐ.సి.సి. వారు యేర్పరచిన ఉపసంఘమునకు పండిత జవహర్లాలు నెహ్రూగారు అధ్యక్షులుగా నెన్నుకొనబడిరి. ఈ ఉపసంఘమువారు నేడు కొన్ని లుధియానమునందలి ప్రధానగదిలో రెండు సార్లు సమావేశమై సామాన్యచర్చలు జరిపిరి. సంఘసభ్యులందరు, అనగా పండిత నెహ్రూ, శ్రీ జె. సి. కుమారప్ప, శ్రీ సుభాష్‌చంద్రబోసు, ఆచార్య ఎన్. జి. రంగా, మౌలానాఆజాద్, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ అచ్యుత పట్వర్ధన్, శ్రీ కె. టి. షా గారలు సభకు హాజరైరి.

[illegible]

తిరునల్వేలి, రామ్నాడు జిల్లాలలో ఆకలిచావులు

మంత్రిగారి సమాధానము

మద్రాసు, డిసెంబరు 11: రాష్ట్రపు ఆహారపరిస్థితిపై నేడు ఆహారమంత్రిగారు ప్రకటన చేసిరి. తిరునల్వేలి, రామ్నాడు జిల్లాలలో ఆకలి చావులున్నవనీ, మంత్రిగారు వెళ్లిచూడవలెనని సభ్యులు సూచించిరి.

సభ్యులు బాధాఖానీ చెయ్యవచ్చునా?

ప్రశ్నలకాలానంతరము గౌరవసభ్యులు ఒండొరులతో మాట్లాడునపుడు బయటికి వెళ్లి మాట్లాడవలెననియు, అంగేగాని సభలోమాట్లాడినచో వారిపేర్లు సభలో చదువబడుట కామన్యసభలో ఆచారమనియు, మాట్లాడుకున్నచో రహస్యముగా మాట్లాడవలెనుగాని గందరగోళముగా కాదనియు స్పీకరుగారు చెప్పిరి.

మజీద్: మాకొక మానిటర్ను చెయ్యండి.

(నవ్వు)

స్పీకరు: సభానాయకుడే మానిటరు.

(నవ్వు)

తిరునల్వేలి, రామ్నాడు జిల్లాలలో ఆకలిచావులు

కరలయూరు, ఆర్. వి. స్వామినాథన్ గారలు తిరునల్వేలి జిల్లాలోని ఆహారపరిస్థితిని గూర్చి విరామ తీర్మానము నిచ్చిరనియు దానిపై తాము తిరునల్వేలి జిల్లాలో ఆహారపరిస్థితిని విచారించగా నాగలాపురంలో కలరావల్ల ముగ్గురుచచ్చిపోయిరనియు, ఒక్కగుమటుకు హఠాత్తు మరణమునే పొందిరనియు ఆహారమంత్రిచెప్పిరి. నాల్గుయాడు రోజు నిల్వలు. ఉండగా రెండురోజుల క్రితము 800 టన్నులు బియ్యమును పంపితిమనియు తెలిపిరి.

కాంగ్రెసు సంఘములు వందలకొలదిచనిపోవుచున్నారన్నప్పుడు ఆహారమంత్రి స్వయముగా వెళ్లిచూడవలెననియు కరలయూరుగారు సూచించిరి. కోయిలపట్టి తాలూకాలో నల్గురూ, మరొకగ్రామంలో అన్నంలేక తవుడుతిని ఇద్దరు చనిపోయినారని వార్తలు వచ్చినట్లు కోసల్రాం, దొరరాజపాండ్యన్ గారలు చెప్పిరి. స్వామినాథన్ గారు రామ్నాడు జిల్లాలో ఇటీవ మనూచనలున్నవని రి. రామ్నాడుజిల్లాలో ఇటీవ మరణములు సంభవించెననియు, ప్రకాశంగారు ఉండగా రాజన్‌గారు ఆకలిచావులు వచ్చినా కలరావల్ల చచ్చిరని అధికారులు వ్రాయుదురని రాజన్ గారు వెనుక కొన్నిట్లో చెప్పిరనిరి.

డా॥ రాజన్: నేను ఎన్నడూ అట్లు చేప్పలేదు.

స: నేను పవాల్ చేస్తున్నాను. కావలిస్తే రిపోర్టులో చూపిస్తాను. జనం ఎక్కువ తిని చస్తున్నారో, తిండిలేక చస్తున్నారో తెలియరాదనను.

స్పీకరుగారు ఇక్కడ చర్చకు తావు లేదనిరి.

డాక్టరు సుబ్రహ్మణ్యంగారు తిరుపత్తూరు తాలూకాలో రేషను దుకాణములు మూతపడినవనిరి. ప్రతిపక్షనాయకులు తిరునల్వేలి జిల్లానుంచి తమకు విన్నపములు వచ్చుచున్నవనియు సింహళములో గోధుమ, గోధుమపిండి దండిగా ఉన్నవనియూ, వాటిని దిగుమతి చేయుచున్నవలెననియు తెలిపిరి.

డా॥ రాజన్‌గారు భారత సుప్రీం ప్రభుత్వప్రకటనలు ఆహార పరిస్థితినూర్చి పత్రికలలో ప్రకటించబడెననియు, సభ్యులకుగూడా అందచేయబడెననియు తెలిపిరి. దీనిపై చర్చ ఒకటిరెండు రోజులలో జరుగును. ఈ విషయమై రాష్ట్రంలోపల సంఘములో చర్చకుపచ్చినప్పుడు సభ్యులు నెలక్రితము అగ్నికర్షణము కరిపించిరి. వ్యక్తిగత సభ్యుల అభిప్రాయము లేమైనను, కారణము లేమైనను, భారతప్రభుత్వము వారినిర్ణయములు బహిర్గతమైనవి.

రాష్ట్ర ఆహారసమస్య పూర్ణముగా రాష్ట్ర ప్రభుత్వమునకు సంబంధించినదే గాదు. భారత ప్రభుత్వమునకు గూడా సంబంధించినది. భారత ప్రభుత్వమువారు అమెరికా మున్నగు దేశములలో కొని దిగుమతులు చేయించుచున్నారు. ఆహారధాన్యములు ఒక స్టీమరులో వచ్చినవి. ఇంకొకటి రెండురోజులలో మరొక స్టీమరు రానున్నది. అందువల్ల లోటు తీరగలదు. సెలసెంకు సెక్రటరీలు, మూడుసెలల కొకసారి మంత్రులు ఢిల్లీలో సమావేశమగుచున్నారు. కంట్రోలు, సంపకమునకు భారతప్రభుత్వము వారావిధముగా త్రోళ్లలాడుచున్నారు.

భారతప్రభుత్వమువారి నిర్ణయములపై మనరాష్ట్ర ప్రభుత్వము నిర్ణయముగా కలెక్టరులోనూ, ముఖ్యులలోనూ చర్చలు చేసినది. దానిఫలితముగా మన నిర్ణయములు ప్రకటితమైనవి. మద్రాసురాష్ట్రము లోటు రాష్ట్రము. బర్మానుంచివచ్చు దిగుమతులు ఆగిపోయినవి. అందువు భారతప్రభుత్వము ఆదుకొని సప్లయి ఇచ్చుచున్నది. 5½ లక్షల టన్నుల నెటుల సంపాయించగ [illegible] పరిస్థితిని దాటుటెట్లు? ఈ బౌన్సులలో ఈ 5½ లక్షలలోటును భర్తీచేసుకొనవచ్చును.

ప్రజలకు వాటాలంతే ఆహారముగూడా మనము ఇవ్వక ఈ భర్తీకి యత్నించుచున్నాము. మరికొంతకష్టము, దిగులుకు లేకుండా మరికొంతకాలము లాగవచ్చును మనుష్యుడు గడుచున ఈ రాష్ట్రమున 11.5 బౌన్సులు ఆహారపదార్థములు పొందుచున్నాడు. యుద్ధము ముగిసి రెండేండ్లయినమా మన ఆహారస్థితి మారలేదు. పరిశ్రమాభివృద్ధి కార్యక్రమమువల్ల తగినంత రాలేదు. కథ అంతటితో సాంతముకాలేదు ప్రజలు నిల్వలను తిన్నగా ఇవ్వలేదు వీరు ఇవ్వనంతవరకు మనకు కష్టము తీరదు.

పంటదార్లు ఏమను మన్నారు? మా ఖర్చులు మాకు ముట్టనిచో ఏమిలాభమను మన్నారు. అందులో కొంత సత్యము ఉన్నది. వ్యవసాయము జరిగి, బండిలాగుటకు తగినధర అతనికి చుట్టుపక్కలు ఆహారమంత్రుల సమావేశాలలో ధరలు పెంచుటకు మనకు అధికారమివ్వవలెనంటుమి. కోన్నాళ్లక్రితము రూ 1½ లు పెంచితిమంటిని. రెండురోజులక్రితము మణుకు బియ్యమునకు రెండురూపాయలు, ధాన్యమునకు రు 1-5-0 లు, జొన్నలకు రూ. 1-0-0 హెచ్చుగా ఇచ్చెదమని ప్రకటించితిమి. ఈ నాడు ఇచ్చుచున్న ధరకు నించి 0-1-6 మద్రాసు పడికి హెచ్చువాడుకదాయ ఇవ్వవలసిఉన్నది. ప్రభుత్వయంత్రము భగ్నముగా సంవరకు పెంచవచ్చునని భారత ప్రభుత్వమువారు సల్లహా నిచ్చిరి. పంటదారు ఔదార్యముపై మనము ఎంతవరకు ఆధారపడెట హేతుఫలితమును బట్టి చెప్పవలెను. దొంగమార్కెటు లేటు ప్రభుత్వము ఎన్నడూ నిర్ణయించలేదు. దానికొక లెక్క లేదు. దొంగమార్కెటు దేశములో ఉన్నది. ఆ ప్రకారము ఇవ్వకున్నచో ఏ ప్రభుత్వమునకూ సాధ్యముగాదు. మేము ఇచ్చిన దానికన్న హెచ్చుగా ఇచ్చుట సాధ్యముగాదు.

ప్రతిరోజున రాష్ట్రమంతటి నుండీ ధాన్యనేకరణ అధికారులు గట్టిగా ఉన్నారని కంప్లెయింట్లు వచ్చుచున్నవి ప్రిమినల్ ప్రాసిక్యూషన్లు అమలులో ఉన్నవి. ధాన్యనేకరణ, కంట్రోలు సాగవలెనన్న కొంత నిరంకుశత్వము సాగక తప్పదు. తలపైగూటలుమోసుకొనిపోయేవారిఆశ్రమ కతప్పదు. ఈ హింసఅనివార్యము రేషన్ దొరకుటలేదని గౌరవ సభ్యులు ఆక్షేపించుచున్నారు. కార్డులున్నవారికి తప్పకుండగా అందచేయలేకున్నాము. కార్డుల దుర్వినియోగము చేయుచున్నారని తేలినది. బియ్యంమీద ఆధారపడనివారు కార్డు చూపి బియ్యము

కాశ్మీరు యుద్ధగమనము

మన సైనికులు మూడు శత్రుదాడులను విరుగగొట్టిరి

జమ్మూ, డిసెంబరు 10 : మీర్పూరు రంగమునందలి మనవారు, జాంగరు ప్రాంతములలో దురాక్రమణదారులు తిరుగుబాటు దాళ్లు గావించిన మూడు దాడులను భారత సైనికులు గత 24 గంటలలో తిప్పగొట్టిరి. ప్రతి దాడిలోను దుండగీండ్రు చాలా మంది హతులైరి. ఒక యుద్ధము జరిగిన తరువాత కంభాకోటకు మూడు మైళ్లు ఉత్తరమున, జాంగారు దగ్గర 50 శవములను లెక్కపెట్టిరి. సురక్షితంగా తుపాకులతోను, టాంకు విచ్ఛేదక తుపాకులతోను వచ్చిన శత్రువులపై మనవారు సాయుధ శకటములను ప్రయోగించిరి. ఈ సాయుధ శకటములలో నొకటి తుపాకి కాల్పులవల్ల చెడిపోయి సారం చేరుకొనెను. ఈ ప్రాంతములోను, మీర్పూరు, జాంగారు రోడ్డు పొడుగునను యింకను పోరాటము జరుగుచున్నది

నౌషేరా నైరుతి దిక్కున చౌకీలో కరణాగతులను రక్షింపసంపడిన భారత సైనిక గస్తీదళముతో దురాక్రమణదారులు యుద్ధమునకు తలపడిరి. మనవారు తుపాకులు కాల్చగనే వారు చెల్లాచెదరై పోయిరి

జమ్మూ, కాశ్మీరు రంగమునందలి యితర ప్రాంతములనుండివచ్చిన వార్తలు యిట్లున్నవి.

యూరీ : యూరీ చుట్టూ శత్రువులు భారత సైనిక స్థావరములపై తుపాకులు కాల్చుచున్నారు. మోర్టార్లను ప్రయోగించుచున్నారు. సాయుధులైన 17 మంది దురాక్రమణదారులు యూరీకి 5 మైళ్ల పశ్చిమమునన్న మోరిజోబాజాపు వెళ్లుచున్నట్లు మనగస్తీదళము కనుగొనెను. యూరీకి 6 మైళ్లు పశ్చిమమునన్న గోలకోట గ్రామములో శత్రువు తన బలమును వృద్ధిచేసికొనుచున్నట్లు స్థానికవార్తలు తెలుపుచున్నవి.

చినారీప్రాంతములో 500 మంతో కూడిన స్త్రీలవాలంటీర్ దళమును బీగ్రేడియర్ నవాజ్ యేర్పాటుచేయుచున్నట్లు ధృవపడని మరియొకవార్త తెలుపుచున్నది.

పూంచ్ : తెలుపదగిన దేమియులేదు.

జమ్మూ, కాశ్మీరునందలి భారతసేనాపతి మేజర్ జనరల్ కల్వంత్ సింగు గారు కాశ్మీరు మహారాజు సర్ హరిసింగుగారితో పూంచ్‌పై విమానములో విహరించి 8. కొట్లీ మీర్పూరు. శత్రువుల హస్తగతమైయున్న ఈరెండు పట్టణములమీద భారత విమానములు పరిశీలనార్థమై విహరించుచున్నవి

దేవాబాటాలా ఈ ప్రాంతములో అచ్చటచ్చటనున్న శత్రుమూకలను తుడిచి వేయుపని సాగుచున్నది.

ఇండియా ప్రభుత్వ రక్షణ శాఖ ప్రకటన

'కంబాకోటకు ఉత్తరమున జరిగిన యుద్ధములో ఒక భారత గస్తీదళము 50 మంది దురాక్రమణదార్లను చంపివేసెను. జాంగరు పశ్చిమమున మనసైనికులు దురాక్రమణదారుల ముఠా నెదుర్కొని, వారిని చెల్లాచెదరు గావించిరి.

దుండగీండ్రు 200 పశువులతో పాకిస్తాను సరిహద్దు వైపుకు వెళ్లునున్నట్లు పరిశీలనార్థము వెళ్ళిన భారత విమానములు కనిపెట్టెను. (అ. ప్రె.)

జమ్మూకు పాటియాల మహారాజు ఆగమనము

జమ్మూ, డిసెంబరు 10: పాటియాలా మహారాజు నేటి మధ్యాహ్నము విమానములో యిచ్చటికి వచ్చిరి. కాశ్మీరు మహారాజు సర్ హరిసింగు, మేజర్ జనరల్ కల్వంత్ సింగుగారలు వారికి స్వాగతమొసంగిరి. (అ. ప్రె.)

మదరాసు ప్రభుత్వం రక్షణ ప్రభుత్వ ప్రచారశాఖ డైరెక్టరు శ్రీ సి.బి.హనుమంతరావుగారిని క్షేత్రలోని పత్రికా నిరోధక విచారణసంఘం ఎదుట సాక్ష్యంయివ్వటానికి ప్రభుత్వంవారు పంపిస్తున్నారు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు

మద్రాసు - హైద్రాబాదు (వక్కన్)మధ్య ట్రాం క్యారేజి.

2 కటకి, రెండు, మూడవ తరగతి పెట్టెలతో 12—12—1947 నేటి లగాయతు, ప్రతిరోజు, మద్రాసు (సెంట్రల్) హైదరాబాదుల మధ్య సెం 1, 2 కలకత్తా మెయిల్ రైలు యిరువైపులా, ఒక ట్రాం క్యారేజి యేర్పాటు చేయబడును

కంట్రోలు విధానం మార్పు: రాజన్ బాబు వివరణ

(1-వ పేజీ తరువాయి)

ప్రమాణాన్ని 12 అవున్సులకు తగ్గించడం జరిగింది. 1947 వచ్చేసరికి ఈమాత్రం ఇవ్వడంకూడా సాధ్యంగాలేదు. చాలా ప్రాంతాల్లో ఈప్రమాణం 8అవున్సులకూ, కొన్ని ప్రాంతాల్లో అంతకంటే తక్కువగానూ తగ్గిపోయింది." అని చెప్పి రేషనింగ్‌వల్ల అధికారాల్లో అవినీతీ, దొంగ వ్యాపారం, అక్రమ రేషన్ కార్డులు, ప్రబలివనని రాజేంద్రప్రసాద్ చెప్పారు. వీటినీ అరికట్టేందుకు ప్రభుత్వం చాలా కట్టిన చర్యతీసుకున్నది. అయినా రేషను 12 అవున్సుల ప్రమాణానికి తగ్గకుండా చేయడం సాధ్యంగాలేదు. రోజు రోజుకూ కష్టాలెక్కువైనవి. ప్రభుత్వం తమ బాధ్యతల నిర్వర్తించడానికి, రెండేళ్ళాయెన్నవి. దేశంలో ధాన్యాన్ని సేకరించడం, ఇతర దేశాలనుండి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం, దేశంలో ధాన్యసేకరణ నానాటికి కష్టమౌతున్నది. రాష్ట్రాల్లో అనేక పన్నులు అనుసరింపబడినవి. అయినా కష్టాలు తొలగలేదు. కనీసం ఒక్కసందర్భంలో అయినా ధాన్యసేకరణకు జిల్లాధ్యక్షులకు గడువగవలసి వచ్చింది. కొల్పులు చేయవలసి వచ్చినవి. ధాన్యాన్ని ప్రస్తుతంలో సేకరిస్తున్న ధరలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే కోరుతూ వచ్చినవి. అధికధరల ఆందోళనలు ప్రతిఘటించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రభుత్వం కొంతవరకు విజయాన్ని సాధించినప్పటికి పంటదారులకు బోనసు ఇవ్వవలసి వచ్చింది. ధరల హెచ్చింపు కిది కేవలం మారుపేరు మాత్రమే. దీనివలన ధరల హెచ్చింపు జరుగుతూఉంటే మేము చూచి చూడనట్లు ఊరుకోవలసి వచ్చింది. కిరాయి మేర ధరల హెచ్చింపు జరిగింది. కష్టాలు అధికమవుతున్నా మన ధాన్య సేకరణ మాత్రం ఏమీ ఎక్కువ కావడము లేదు.

దేశంలో పండుతున్న ధాన్యాన్ని సేకరించడంలో గల కష్టాలు ఇలా ఉండగా బయటనుంచి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం కూడా ఇంత ఇబ్బందిగానూ ఉంటున్నది. ఆహార ధాన్యాల కొరత ప్రపంచం అంతటా ఉంది. మనం కోరేదాంట్లో ఇంచుమించు సగభాగం మాత్రమే మనకు అంతర్జాతీయ సంస్థలనుంచి రాగలదు. మనం కోరింది మనకు కావాల్సిందీ రాకపోవడం అలాఉండగా ఆ వచ్చిన ధాన్యానికైనా చాలా ఎక్కువ ధరలను చెల్లించవలసి ఉంది.

1943 ఆరంభంలో మనకు బర్మా బియ్యం మణుకు 10 రూపాయల వంతున దొరుకుతూ ఉండేవి. ఆ ఏడు మధ్యలో ఈ ధర 14 రూపాయిలైంది. 1947 వచ్చేసరికి 17 రూపాయలు చెల్లిస్తేగాని మణుకు బర్మా బియ్యం రాలేదు. భారత దేశము లేవులో దిగిన బర్మా బియ్యానికి భారత ప్రభుత్వం మణుక్కి 21 రూపాయిల వంతున చెల్లించ వలసివచ్చింది. బ్రెజిల్, ఈజిప్టు బియ్యం ఇంకా గిరాకిగాఉన్నవి. బ్రెజిల్ బియ్యం మణుకు 26, ఈజిప్టు బియ్యం మణుకు 24 రూపాయలు ఖరీదైంది. 1943-44 లో ఆస్ట్రేలియా గోధుమ మణుకు 7 రూపాయలుండేది. ఇప్పుడు మనం జరుపుతున్న సంప్రతింపులు ఫలిస్తే మణుకు 15 రూపాయిలకు కాకచ్చును. టర్కీ గోధుమ మణుకు 20 రూపాయలు. ఆర్జెంటినా దేశాన్నలు గతసంవత్సరంమణుకు 10 రూపాయలుండేది. ఇప్పుడు 13 రూపాయిలైంది. మన ప్రతినిధులు దేశ దేశాలకు పోయి జేరింపడంవల్లనే ఈ మాత్రంగానైనా మనకు ఈధాన్యం లభించుకూడా ఉంది.

"దేశంలోని ధాన్యం ధరల ప్రమాణానికి దిగుమతైన ధాన్యాల ధరలను తగ్గించేందుకు ప్రభుత్వం కొంతధరను భరించవలసి వచ్చింది. 1945 ఏప్రిల్‌నుండి 1947 మార్చివరకూ ఆహారధాన్యాలసబ్సిడీ కింద 20 కోట్ల 50 లక్షల రూపాయలు చెల్లింపవలసివచ్చింది. 1947 ఏప్రిల్‌నుండి డిసెంబరువరకూ 10 కోట్ల 35 లక్షలు చెల్లించవలసి ఉంటుందని అంచనా వేశారు. 1948 మార్చి ఆఖరువరకూ అయితే 22 కోట్లు 55 లక్షల రూపాయలు చెల్లించవలసిఉంటుందని అంచనావేశారు.

"మనం దిగుమతి చేసుకుంటున్న ధాన్యాల ధర చాలా ఎక్కువ. భారత ప్రభుత్వం చెల్లించుకొనవలసిన మొత్తం కూడా చాలా ఎక్కువగా ఉంటున్నది. ద్రవ్యమారకం ఇబ్బందులు ఇనుమడించినవి. నూరుకోట్లరూపాయల విలువగల ధాన్యాన్ని భారతప్రభుత్వం దిగుమతి చేసుకోవడం ఎంతకాలం సాధ్యమో తెలియదు.

"రేషనింగ్ విస్తరణవల్ల సంప్రాప్తించిన కొరత భాధ్యతల నిర్వర్తించడానికి ప్రభుత్వానికి గల సాధన సంపత్తిమాత్రం ఎక్కువకాలేదు. 1944 లో 260 లక్షల ప్రజలకే రేషనింగ్, వర్తిస్తుండేది. అప్పుడు 4 లక్షల 30 వేల టన్నుల సేకరణవల్లా, 7 లక్షల 60 వేల టన్నులు దిగుమతివల్లా లభించుచూ ఉండి. 1945 లో రేషను జనాభాకు 20 లక్షలకు పెరిగింది. అప్పుడూ సప్లయిలు సేకరణవల్ల 44 లక్షల 50 వేల టన్నులధాన్యం, దిగుమతివల్ల 9 లక్షల 10 వేల టన్నుల ధాన్యమే లభించింది. 1946 లో రేషను జనాభా గట్టింపు అయింది. సేకరణవల్ల 50 లక్షల 50 వేల టన్నులధాన్యం, దిగుమతివల్ల 21 లక్షల టన్నుల ధాన్యం ఆఏడు లభించింది. 1947 సెప్టెంబరువరకూ సేకరణవల్ల 44 లక్షల 70 వేల టన్నుల ధాన్యం, దిగుమతులవల్ల 20 లక్షల 10 వేల ధాన్యం మాత్రం లభించింది రేషను జనాభా దాదాపు అరు కోట్లు పెరగ్గా లభించేధాన్యం ఇంచుమించు ఒకే రకంగా ఉంటంవల్ల రేషనింగ్ భగ్నం కాక తప్పదని స్పష్టమైంది.

"ప్రభుత్వం ఇప్పుడు చేసిన నిర్ణయాలు నాలుగు రకాలని చెప్పవచ్చును. లోగడ రేషనింగు క్రమంగా ఎలా విస్తరించుకూ వచ్చిందో అదే విధంగా క్రమంగా తగ్గించివేసి ప్రభుత్వ బాధ్యతలను క్రమక్రమంగా వదులు కోవడం. ఇతర దేశాలనుండి వచ్చే దిగుమతులపై ఆధారపడడం బాగా తగ్గించుకొని, దేశంలో ధాన్య సేకరణపైనే దృష్టిని కేంద్రీకరించి యావచ్ఛక్తినీ వినియోగించడం. వినియోగ దారులకు 'అందుబాటులో ఉండగల ధరలను మనస్సులో ఉంచుకొని సేకరణ ధరలను వృద్ధిపరచడానికి రాష్ట్రాలకు ఎక్కువ స్వాతంత్ర్యం ఇవ్వడం. పరిస్థితులను శ్రద్ధగా పరిశీలించుకూ, అవసర పరిస్థితుల నెదుర్కొనడానికి కొంత ధాన్యం నిలవచేయడం.

"ఈ నూత్న విధానాన్ని అనుసరించడంలో కొన్ని అపాయా లున్నవని గుర్తించక పోలేదు. అయితే కంట్రోల్సు పట్లగల తీవ్ర అసంతృప్తిని కూడా ప్రభుత్వం గుర్తించకుండా ఉండలేదు. తమకు న్యాయంగా రావల్సిన ధరలు తమకు కంట్రోల్సు ఉన్న కారణంగా రావడంలేదని పంటదారులు అసంతృప్తి చెందుతున్నారు. వాడుకదారులు తమకు కావల్సిన వాటిని కొనుక్కో లేకుండా ఉన్నారు. కంట్రోల్సు లేకుండా ఉంటే పొందగల దానికంటే తక్కువదాంతో వారిప్పుడు తృప్తిపడవలసి ఉంది. కొన్ని సందర్భాల్లో వారి కన్నదూ ఆలవాటు లేనట్టిధాన్యాన్ని వాడుకోవలసి వస్తున్నది. తమవృత్తి ఉద్యోగాలు పోయినవంటూ వ్యాపారస్థులు కంట్రోల్సును తెగడుతున్నారు.

"కంట్రోల్సు ఫలితంగా ఒక విధమైన సుడిసరడంతయారైంది. కంట్రోల్సును అమలులో ఉంచడంవల్ల ప్రజల్లో ఒక అస్థిరత్వ భావము ప్రబలింది. ఈ కారణంగా రైతులు తమ పంటలో తమకనీసావసరాలుపోను మిగతా ధాన్యాన్ని అంతట్నీ అమ్మడానికి జంకుతున్నారు. ముందు రోజు లేలావుంటాయో అనే భయమే దీనికి కారణం. ఇంకా కొనుగోలు దారులు ముందున్న గడ్డుకాలంలో సురక్షితంగా ఉండడానికిగానీ దొరికినంతగా కొనడానికి ప్రయత్నిస్తున్నారు. వ్యాపారులు అవకాశాలు ఉన్నప్పుడల్లా సరుకును దాచి ఉంచుతున్నారు. వీటన్నంటివల్లా కొంత కొరత ఏర్పడింది. కొరత ఏర్పడినందున కంట్రోల్సు వచ్చినవి. ఎప్పుడో ఒకప్పుడు ఏదోవిధంగా ఈ గాలి గుండాలను పటాపంచలు చేయవలసిఉంది. ఎంతచెప్పినా యుద్ధకాలపు అసాధారణ ఏర్పాట్లను, ముఖ్యంగా వాటివల్ల కష్టాలధికమౌతున్నవని అనుకున్నప్పుడు, ప్రభుత్వం చిరకాలం సాగింపజాలదు. ప్రమాదం అనేది ఉన్నప్పటికినీ ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావల్సిఉంది. అది తప్పనిసరి. ప్రభుత్వం ఇప్పుడు తీసుకున్న నిర్ణయంవల్ల రాగల ప్రమాదం కన్నా అది ధరల పెరుగుదల. కాని ధరల పెరుగుదల అందరికీ బాధాకరమని మనం భావించలేదు. ప్రస్తుతం మేము జనాభాలో చాలామంది మిగులుగా పండించేవారు తమ అవసరాల్లో కొంత భాగాన్ని పండించేవారూ ఉన్నారు.

"ధరల పెరుగుదలవల్ల తమ అవసరాలను మించి పండించేవారు ఏమీ నష్టపడరు. తమ అవసరాల్లో కొంతను మాత్రమే పండించుకునేవారు ఆ తరుగుదల మాత్రమే ఎక్కువధరను చెల్లింపవలసి వస్తుంది. అసలు పంటదారులు కానివారికే ఇది బాధాకరం. వారి సంఖ్య అత్యల్పం కాగుకూడా.

"ఆ ప్రమాదం అక్కడ ఉండనేఉంది. కాని ప్రభుత్వం ఇప్పుడుచేసిన నిర్ణయాలన్నీ చేయకపోతే మరింత ప్రమాదం ఉంది. కొన్నాళ్లలో రేషనింగ్ పూర్తిగా భగ్నమైపోతుంది. ఈనాడే అలాంటి ప్రమాదం ఉందని నేను చెప్పడంలేదు. కాని సేకరణలోఉన్న ఇబ్బందులు, దిగుమతి అవుతున్న ధాన్యంధరల పెరుగుదల, ద్రవ్యమారకంలో గల ఇబ్బందులు, కంట్రోల్సు రేషనింగు, అమలు జరపడంలోగల కష్టాలు ఇలాఉండగా ఎప్పుడో ఒకప్పుడు ఈ ఏర్పాటు భగ్నంగాక తప్పదు. విధాన జరుపడంవల్ల ఏర్పడే ప్రమాదానికి ఎన్నో కష్టాలు ఎక్కువగా ఉంటాయి. కనుక ప్రమాదాల్లో తక్కువ ప్రమాదాన్ని పరిశీలించడానికే ప్రభుత్వం నిశ్చయించుకొన్నది.

"ధరలు ఎంత పెరిగినా దొంగబజారు ధరలంతగా పెరగవనే ప్రభుత్వాభిప్రాయము. చమురు, చమురుగింజలూ ధరల కంట్రోల్సు త్రింపటి నుర్పులో రద్దయినవి. అందువల్ల వచ్చినమార్పులు చూచిన తరువాతనే నాకు కొంత అవగాహనగింది. కంట్రోల్సును రద్దుచేయడంవల్ల తరుగుప్రాంతాల్లోని ధరలు తగ్గడం, మిగులు ప్రాంతాల ధరలు పెరగడం జరిగి ఇదివరకుండిన ధరల వ్యత్యాసం పూర్తిగాపోయింది. ఆహార ధాన్యాల విషయంలోనూ అలాంటిదే జరుగుతుందని నేను అనుకుంటున్నాను.

"క్రమంగా ఆహార ధాన్యాల కంట్రోలును రద్దుచేద్దామని అనుకుంటూఉండగా, ఆహారధాన్యాలంతా ముక్కుసూటిగాపట్టి చక్కెరపై కంట్రోల్సును ఉంచడం సమంజసయుగాదని అనుకున్నాం. చక్కెర రేషను తమ కవసరం లేకపోయినా తీసుకొని అ చక్కెరను దొంగబజారుట్లో విక్రయిస్తున్నారు. చక్కెరకంట్రోలు ధర మణుకు 21 రూపాయి 4 అణాలు అయితే దొంగ బజారు ధర మణుకు 1 కి 55 రూపాయలనుండి 65 రూపాయిలవరకూ ఉంది. చక్కెర కంట్రోలును రద్దుచేయడంవల్ల ధరరు 21-4-0 ను మించిపోతుందనే అనుకున్నాను. కాని ఆ తెరిగేధర దొంగబజారు ధరంత ఉండదనే నమ్ముతున్నాను.

"చక్కెర కంట్రోలువల్ల మరొక ఫలితంకూడా ఉంది. దేశంలో తయారయ్యే చక్కెరమొత్తం క్రమంగా తగ్గుకురావడం ప్రారంభమైంది. ఇలా తగ్గడానికి పంటదారులు, గిట్టుబాటైన ధరలు లభించకపోవడంవల్ల లోగడ పండించుకూ వచ్చినంత పండించడంలేదని ఆ తక్కువపంటే దీనికి కారణమనీ తెలిసింది. పంట తగ్గడమేగాక సరుకు వాణ్యం కూడా తగ్గింది. చెరుకుధరను పెంచితే సహజంగా చక్కెరధరకూడా పెరుగుతుందన్నారు. అలాగే కూలీల వేతనం కూడా పెరుగుతుంది. పోయినసంవత్సరంగాం ఆ క్రిందటి సంవత్సరం ధరరు. 22-8-0 ఉండేది. ఈ సంవత్సరం, బీహార్, యు. పి. రాష్ట్రాల్లో కనిష్ట ప్రమాణం 45 రూపాయలుంటేట్లు కన్పించింది.

"ఇటీవల చక్కెరధర వచ్చేపంటకు విధిగా పెరిగి తీరుతుంది. చక్కెరధర పెరుగుదల అంతా కంట్రోలు రద్దువల్లనే జరిగిందనడానికి వీలులేదు. పెరుగుదలలో ఎక్కువ ఈ ఇతర కారణాలవల్లనే జరిగింది.

"ఇవన్నీ విచారించిన మీదటనే ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది. ఇని ఇలా ఉండగా ఇటీవల గాంధీజీ తన అపార శక్తిని కంట్రోలు ప్రతిఘటనకై వినియోగింప నారంభించారు. (హర్షధ్వానాలు) ఇదివల్ల పూర్వంకంటె, ఇకముందు కంట్రోల్సును అమలుజరపడం మరింత కష్టమౌతుంది. (నవ్వు) ప్రభుత్వం ఇప్పుడనుసరించవలసిన విధానానికిన్నీ ఆ అపాధ శక్తిపంతమైన వాణి ప్రయోజనం లభించగలదనీ, ఇప్పుడు మనం క్రమంగా వదులుకుంటున్న విధానంకంటే, ఈ విధానం ఫలప్రదం కావడానికే ఎక్కువ అవకాశాలున్నాయని నేను అనుకుంటున్నాను.

"కొన్ని సంవత్సరాలుగా అమలునందున్న విధానానికి ఈ కొత్తవిధానం పూర్తిగా భిన్నమైనది. ఈ తేడాతింపులు ఏనాడో ఒకనాడు జరిగితీరాలి. అలాంటప్పుడు ఏ అవాంతరాన్నయినా, ఏ అసాధారణ పరిస్థితినైనా ఎదుర్కొనగల స్థితిలో మనం ఉన్నప్పుడే ఇది జరగడం మంచిదిగాని, అంతా ముంచుకు వచ్చి మనం ఏమీ చేయలేని స్థితిలో ఉండగా ఇది జరగడం మంచిదిగాదు.

"గడచిన సంవత్సరాల్లో కంట్రోలు విధానంవల్ల సంప్రాప్తమైన ఫలితాలు అందరి సహకారం వల్లనే సాధ్యమైనవి. మన కంట్రోలు విధానం పూర్తిగా విఫలమైందని గాని, అపభ్రంశమైనదని గాని మనం అనుకోరాదు. అందరి దృష్టినీ ఆకర్షించి, అభినందనల పొందగలవిధంగా అది అమలు జరిగింది. ఎన్ని లోపాలున్నా, ఎన్నికష్టాలున్నా, మనలను ముంచివేసి వేయగల ప్రమాదాన్నుండి మనలను ఆ విధానం రక్షించిందన్న విషయాన్ని ఎవ్వరూ కాదనలేరు."

శ్రీ కుంజ్రూ : అలాగే భవిష్యత్తులోనూ మనకదిగహాయకారి కావచ్చును.

రాజేన్‌బాబు : తప్పని పరిస్థితుల్యేపక్షంలో పూర్వంకంటే బలవత్తరమైన కంట్రోల్సునే మనం అమలుచేస్తాం. కాని దాన్ని పటాపంచలు చేయడానికి మనం ఉపక్రమిస్తాం. ఇప్పుడు చేయదలచింది అదే.

ఆహారశాఖా మంత్రి తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ ఇలా చెప్పారు: తిరిగి సాధారణ పరిస్థితులు శీఘ్రంగా ఏర్పడి యుద్ధంవల్ల ఏర్పడిన అసాధారణ పరిస్థితులు అంతరించిపోకలుగుటకు ప్రభుత్వానికి ఈ నూత్నవిధానాన్ని అమలు పరచడంలో లోగడ లభిస్తున్నట్టి సహాయ సహకారాలు లభించుటవలనే నేను నమ్ముతున్నాను. ఈ కేశ ప్రజలు తిరిగి సాధారణ పరిస్థితులలో జీవింపగలుగుదురనే నేను విశ్వసిస్తున్నాను.

"ధనకనీనీ విధానాన్ని నిరసిస్తూ, నిర్వృత్తి భావంతో అంగీకరించలేదు. పెద్దలతోటే నీ విధానాన్ని ఆమోదించాను. ఇప్పుడు తమ పంటకు ఎక్కువ ధరలు లభించుతున్నవి గనుక వారిపై ఇటువంటి నిర్బంధమూ లేదంటు వారిష్టప్రకారం విక్రయించవచ్చును గనుక పంటదారులు తమ వద్ద నిలవచున్న ధాన్యాన్ని ఎక్కువగా విడుదల చేస్తారని ఆశిస్తున్నాను. అలాగే వాడుకదారులున్నూ కంట్రోల్సు పోయినవి గనుక మితిమీరికొనడం ప్రారంభించక, సాధ్యమైనంత వరకు తమ అవసరాలను పెంచికంగానే తగ్గించుకొందురని ఆశిస్తున్నాను. మనం ఒక్క విషయాన్ని మాత్రం విస్మరించడానికి వీలులేదు. వినియోగదారు వృధాచేసే ప్రతి ఒక్క గింజా తుదాధారతో అలమటిస్తున్న వారి నోటి దగ్గర్నుండి తీసివేసినట్లే అవుతుంది. (వినుడు. వినుడు.)

"వ్యాపారస్థులూతమవిధ్యుక్తధర్మాన్ని నిర్వర్తిస్తారనే నమ్ముతున్నాను. ఇతర విషయాలన్నీ ఎలా ఉన్నా కనీసం వారి స్వప్రయోజనకాంక్షే, బంగారుసుడ్లను పెట్టే బాతును వధించకూడ అవివేకం అనే సంగతిని వారికి బోధిస్తుంది. దురదృష్టవశాత్తూ ఈ ఏర్పాటు విఫలం కావడం జరిగితే ప్రైవేటు వ్యాపారాన్ని పూర్తిగా రద్దుచేసి వేసి గట్టి కంట్రోల్సును తిరిగి అమలు జరపడం వినా మార్గంలేదు. (హర్షధ్వానాలు) వ్యాపారులు గౌరవంగా వ్యవహరిస్తారనే నేను భావిస్తున్నాను. ఇతర దేశాలనుండి రాగల దిగుమతులపై ఆధారపడడం క్రమక్రమంగా తగ్గిపోయే విధంగా రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలు, ప్రజలు తమ వ్యవహారాలను చక్కబెట్టుకుంటారని ఆశిస్తున్నాను. దిగుమతులపై ఆధారపడడం తగ్గి, దేశంలో సేకరణపై ఆధారపడడం హెచ్చి క్రమంగా సాధారణ పరిస్థితులు యేర్పడేటట్లు చేయడానికి వీలుగా విధానం నిర్ణయమైంది"

శాసనసభ చర్చ

(1 వ పేజీ తరువాయి)

ఇబ్బందులు సంభవిస్తే, కంట్రోళ్ళను తిరిగి మరింత కట్టుదిట్టాలతో ప్రవేశపెడతామనీ, కంట్రోలు చేయటం కన్నా ఉత్పత్తిని ప్రోత్సహించటమే ఎక్కువ శ్రేయోదాయకమనీ అన్నాడు. అదీకాక ప్రభుత్వం ఆహారపు నిలవలను సమకూర్చేందుకు కూడా ప్రయత్నిస్తుందని ఆయన తెలియపరిచాడు.

బాలకృష్ణశర్మ విమర్శ

పండిత బాలకృష్ణశర్మ ప్రభుత్వ నిర్ణయాన్ని అతి తీవ్రంగా విమర్శిస్తూ ఈకింది విధంగా మాట్లాడాడు:

"కంట్రోలు తీసివేయటమంటే ముందుకుపోతున్న వాళ్లం వెనకడుగువేయటమే. ప్రపంచంలో అంతటా ఆర్థిక జీవితాన్ని సక్రమపద్ధతులలో నడిపించి, అత్యవసరపదార్థాలన్నిటిమీదా కంట్రోలు వుంచాలనే అనుకుంటున్నప్పుడు మన ప్రభుత్వం ఈవైఖరి ఎందుకు అవలంబించినదో బోధపడటంలేదు. అందులోనూ వాటికి కొరత వున్నప్పుడు కంట్రోళ్లు ఎందుకు తీశారో అర్థం కావటంలేదు.

కంట్రోలు తీయగానే ధరలు పెరగకుండా సామాన్యజనులకు అందుబాటులో వుండగలవనే వాదం నాకు సమ్మతం కలిగించలేకపోయినది. బెంగాల్ కరువులో 35 లక్షల మంది ఆకలితో మరణించారు. కాని దేశంలోని వ్యాపారస్థులు అధికలాభాలను కొట్టటం మానలేదు. గాంధీ మహాత్ముడు కంట్రోళ్లకు వ్యతిరేకంగా వున్నాడని అంటున్నారు. కాని ఆయన వేదాంతసూత్రం నిజంకాకపోతే ప్రజలను నిలవచేసినవారు సంఘానికి ధర్మకర్తలుగా వుండాలి.

"ఈ నిర్ణయాన్ని చాలా అసంతృప్తికరమైన వాదాలతో సమర్థిస్తున్నారు. అమెరికా, ఆస్ట్రేలియాలాంటి దేశాన్ని దేశాలలోనే కంట్రోల్సు ఇట్టివని నిర్బంధంగా ఇండియావంటి తరుగుదేశంలో వాటిని కొనసాగించటం భాగ్యంకాదు. దేశంలో ఆహార లభ్యత విజృంభించివుంటే, మార్కెట్లో సరుకు కొట్టిగా బయటకువచ్చి నంతమాత్రాన అంతా బాగుపడుతుందనుకోటం అర్థశూన్యంగానే వున్నది.

రాష్ట్రమంత్రుల భేదాభిప్రాయాలు

ఈ అంశంపై మిన్న బరిగిన రాష్ట్ర ఆహారమంత్రులు సమావేశంలోకూడా ఏకాభిప్రాయాలు కుదరలేదు. అన్నిరాష్ట్రాల మంత్రుల్లోకీనూ ఒక్కరుతప్ప, మిగిలిన వారందరూ ఈనిర్ణయానికి విరుద్ధులేనని నాకు తెలియవచ్చినది. నిన్న సంయుక్త రాష్ట్రాలశాసనసభలో రాష్ట్ర ఆహార మంత్రి మాట్లాడుతూ, పంచదార కంట్రోలు తమమీద కేంద్రప్రభుత్వం చేత రుద్దబడినదని అన్నాడు. ప్రస్తుతం మద్రాసు రాష్ట్రంలో 100 కి 40 వంతులు కంట్రోలు చెట్లకు తమ ఆహారాన్ని కొనుక్కోక కలుగుతున్నారు. కంట్రోళ్లు ఎత్తివేస్తేవారిగతి ఏమవుతుంది?

ఒక చెంపకంట్రోళ్లను తొలగిస్తూ, వేరొకపక్క, ధరలు విపరీతంగా పెరిగిపోకుండా చూడాలని ప్రభుత్వం అనుకుంటున్నది. ఇది ఆత్మవంచనయే కాక తేనె పూసినకత్తివలె ప్రవర్తించటమా అనిపిస్తున్నది. ప్రభుత్వం, వినియోగదారుల నుండెల్లో కత్తిని గుచ్చుతున్నదికాని ఒక నెత్తురు బొట్టుకూడా కిందపడకుండా చూచుకోగలుగుతున్నది."

ఇదేధోరణిలో సైనా రాయన్ వ్యాస్, ఆర్. కె. సిద్ధార్థ, విల్సన్, గాంధీ మాట్లాడారు, నజీరుద్దీన్ అహమద్, రోహిణీ కుమార్ చౌధురీ, ప్రఫుల్లచంద్రసేన్, ఖంగూ భాయ్‌దేశాయ్, శాంతూదాస్ భార్గవా, గోకుల్ భాయ్‌భట్, మౌలానాహజ్రత్ మోహానీ, విశ్వనాథదాస్‌గార్లు ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించారు. అయితే ఖంగూ భాయ్, గోకుల్ భాయిగార్లు ఒకపక్క కంట్రోళ్లను తొలగించాలనీ అంటూ, రెండోపక్కన, ధరలు పెరగకుండా ప్రభుత్వం తప్పకుండా చూడాలని అన్నారు.

ఆహారపునిలవల ఆవశ్యకత

శ్రీ అనంతశయనం, సంతానం, హుసేన్ ఇమాంగార్లు మాట్లాడుతూ, ప్రభుత్వం చాలప్రమాదకరమైన చర్యతీసుకొన పోతున్నదనీ, కాని అది తప్పనిసరి అనిభావించేట్లయితే, ఏమైన అవాంతరాలు సంభవించి ప్రజలు ఆకలితో చనిపోకుండా కాపాడేందుకు, ప్రభుత్వం 10 లక్షల టన్నుల ధాన్యాలనైనా ముఖ్యప్రాంతాల్లో నిలవచేసికాని, కంట్రోళ్లు తొలగించకూడదని సూచించారు. ఇమాంగారు మాట్లాడుతూ కంట్రోళ్లు తీయగానే ఆహారపదార్థాలధరలు పెరుగుతవి. కాబట్టి తక్కువ సరుకును అమ్ముటంవల్లనే ఉత్పత్తిదారుడు తన ఖర్చులను వెళ్లబుచ్చుకుని, మిగిలినవాటిని అధికలాభాలకొరకు దాచి ఉంచుతాడు" అన్నాడు.

సంతానంగారు ఉత్పత్తిని అధికం చేయాలనీ, గ్రామాల్లోకల్లా అధికంగా పండించేవారికి 100, 200 రూపాయలు బహుమానాలు ఇస్తే ప్రోత్సాహకరంగా వుంటుందనీ సూచించాడు.

రాజేంద్రప్రసాద్ జవాబు

ఆహారశాఖామంత్రి డా॥ రాజేంద్రప్రసాద్ చర్చకు సమాధానమిస్తూ ఈ కింది విధంగా ప్రసంగించాడు:

"పంచదార నిలవలన్నీ స్తంభింపజేశాము. వాటిని విడుదలచేసి తన ఇష్టం వచ్చిన ధరకు ప్రభుత్వం కొనివేస్తుంది. ఈ విషయంలో మిలు యజమానుల వైఖరి ప్రశంసనీయమైనది. కంట్రోలు లేకపోయినప్పటికీ ధరలు మితిమీరిపోకుండాచూస్తామని వారే స్వయంగా హామీ ఇచ్చారు. ఏమైనా అవాంతరం జరిగినప్పటికీ పంచదార ప్రభుత్వం చేతిలోనే వుంటుంది కనక ఇబ్బంది వుండదు.

కంట్రోలు అనాలోచితంకాదు

ఆహారసమస్యపై వచ్చిన విమర్శలు మనలో భిన్నాభిప్రాయాలనే సూచిస్తున్నవి. ఈ నిర్ణయంవల్ల వచ్చేహాని ఏమీ లేదు. నిర్భయంగా ముందుకు సాగిపోండి (హర్షధ్వనులు). ప్రస్తుతం ఆర్థిక జీవితానికి అత్యావసరమని ఒకరు అన్నారు. మేమీ సంకర్షణలో మార్క్సిజంకానీ, మరే ఇతర సిద్ధాంతాన్ని కానిగమనించటంలేదు. ఇప్పుడు మేముఎదుర్కొంటున్న కష్టాలూ, ముందుఎదుర్కొనపోయే కష్టాలూ చూసి మేము ఈ నిర్ణయం తీసుకున్నాము.

అమెరికావంటి సంపన్న దేశంలోనే తిరిగి కంట్రోళ్ల

మిక్కిలి ఉల్లాసముగానుండును

Cremaffin

క్రెమాఫిన్ పారాఫిన్ ద్రవముతో చేసిన మెగ్నీషియా యొక్క మీగడవంటి యెమల్షన్. ఇది మలబద్ధకము, అజీర్ణము, ఆమ్లము మున్నగు వానిని సరిచేసి, ప్రేగులను శుభ్రపరచును. పిల్లలకు యిష్టముగా నుండును.

మీ కెమిస్టువద్ద గాని డీలరువద్ద గాని లభించును.

Distributed in India by:

BOOTS PURE DRUG CO. (INDIA) LTD.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్,

పో. బా. నెం. 182, మద్రాసు-1.

సర్వీసు, భద్రత, సౌష్ఠవములకు చిహ్నము.

దక్షిణభారత దేశములో ఇటువంటి కంపెనీలలో మొదటిదైన ఈ కో-ఆపరేటివ్ లైఫ్ ఆఫీసుతరఫున, పనిచేయువారికి, పురోభివృద్ధి గల ఉద్యోగము లభింపగలదు.

సికాయిస్ పాలిసీ మీ పెట్టుబడి సమస్యను పరిష్కరింపగలదు. మీభవిష్యత్తును గురించిన ఆందోళన తొలగించును. ఈ విధంగా మీ గృహాన్ని కాపాడుకొనండి.

ధారాళమైన పాలిసీ షరతులు - జీవితభీమాలో అన్ని నవీనమైన స్కీములు - గలవు.

వివరములకు వ్రాయండి.



ఈ రోజుల్లో నాగరిక సంఘం బతుకు నూనెతో ఉంది. అవిరి, విద్యుచ్ఛక్తిలాంటి యితర పదార్థాలున్నా, అన్ని రకాల రవాణాలకీ అది ముఖ్యంగా కావాలి. అదీగాక, పరిశ్రమలకీ, యిళ్లకీ పనికివచ్చే విద్యుచ్ఛక్తిని వుత్పత్తి చేయడానికికూడా యిది ఉపయోగపడుతుంది. మన పల్లెటూళ్లూ, చిన్నచిన్న పట్నాలూ, ఇళ్లల్లోనూ, వీధుల్లోనూ దీపాలకింకా నూనెమీదే ఆధారపడున్నాయి. అది నిజంగా మనుష్యునికి ప్రకృతిచ్చిన విలువైన పదార్థాల్లో ఒకటి. కాని, అయ్యో! అదికూడా హానికరాలైన పన్లకి ఉపయోగింపబడుతోంది.

నూనెతో నడపబడ్డ పెద్దపెద్ద విమానదళాలూ, నౌకా దళాలూ, సైనిక దళాలూ యుద్ధకాలంలో సంతోషంగా ఉన్న లక్షలాది కుటుంబాల్నీ, వేలాది పల్లెల్నీ, పట్టణాల్నీ, నగరాల్నీ నాశనం చేశాయి. తెలివితక్కువగా ఉపయోగించుకుంటే, యితో మంచి వస్తువులు కూడా మనుష్యునికి పరమ శత్రువులై పోతాయి.

నీకు మిగిలిన డబ్బుకూడా నీ కుపకారం చెయ్యడానికి బదులు అపకారం చెయ్యగల దన్ని వెర్రివాడవుతావా? వస్తువులూ, పనిచేసే వారూకూడా తక్కువగా ఉన్నారు. అలా గ్రత్తగానూ, తెలివితక్కువగానూ ఖర్చుపెట్టేసేవింకా ధరలు పెరిగిపోడాని కుపకరిస్తున్నావు. అంటే దేశానికీ, నీకూ ప్రమాదకరమైన ఇన్ ఫ్లేషన్ (రూపాయనోట్లను ఎక్కువగా ముద్రించడం) అన్నమాట. కొన్నాళ్లపాటు నీ కొమక్కోడాన్ని ఆపి, ధరలు తగ్గించడానికి మాకు సహాయపడకూడదా? డబ్బు దాచుకోకూడదా?

నీ డబ్బును తెలివిగా దాచుకో. ఇన్సూరెన్సు, కోఆపరేటివ్ సొసైటీలూ పోస్టాఫీసు సేవింగ్స్ బాంకిఎక్కౌంట్లూ, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లూ, ప్రభుత్వపు అప్పులూ మంచివి.

పాలాలూ, యిళ్లూ, ఇండి బంగారాలూ, పశులూ, తినుబండారాలూ, వుత్పత్తిసామానులూ, లేక లాభిస్తాయనే యితర పనులూ కొనకు. ఎందుచేతంటే, వాటి ధరలు తగ్గిపోతాయి.

ధరల్ని అరికట్టు
అనవసరంగా ఖర్చుపెట్టకు

భారత ప్రభుత్వం, న్యూ ఢిల్లీ, ఫైనాన్సు డిపార్టుమెంటువే ప్రకటింపబడినది.

బుచ్చెంపేట కాల్పులు

వీరమాచినేని వెంకటనారాయణ గారి ప్రకటన

చెన్నపట్నం, డిసెంబరు 7: పశ్చిమ గోదావరిజిల్లా బుచ్చెంపేటలో గత మాసం చివర జరిగిన పోలీసుకాల్పుల విషయమై శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ గారిలా వ్రాస్తున్నారు:

8 వ తేదీని బుచ్చంపేటవెళ్లగా పోలీసు కాల్పులగురించి గ్రామస్తులు ఈ క్రింది విధముగా తెలిపారు. నందిగూడెం ఎస్టేటులోఉన్న కోయగ్రామాలు సంజీవపురం బుచ్చంపేటలలో చిరకాలమునుంచి కోయ రైతులు చెరిసగముపాలుకు వ్యవసాయము చేయుచున్నారు. అటులనే ఈ సంవత్సరముగూడ సకాలములో సంజీవపురములో 40 ఎకరములను, బుచ్చంపేటలో 40 ఎకరములను వ్యవసాయము చేసికొన్నారు. మదరాసు ప్రభుత్వమువారు జమీందారీ రద్దు శాసనము పెట్టి భూమిదున్ని సేద్యము చేయువారికే పట్టాహక్కు కలిగించుదురేమోయను భయముతో నందిగూడెం జమీందారు ఈ అఘాయక కోయరైతులను భూమినుండి తొలగించనుద్యుక్తుడై సెప్టెంబరు మాసములో అధికారులకు ఈ భూములలోనికి రైతులను రానివ్వకుండ 144 సెక్షను ప్రయోగించవలసిందని దరఖాస్తు పెట్టారు. దానిమీద పోలీసువారు విచారించి రైతులహక్కును గుర్తించి అధికారులకు రిపోర్టు చేయగా దానిమీద సంజీవపురము భూములకుకోరిన 144 వ సెక్షను ప్రయోగముకాక 145 వ సెక్షను ఇచ్చుచు బుచ్చంపేట భూములకు ప్రత్యేకముగా రైతులు సేద్యము చేసినట్లు భావించి యెట్టి వుత్తర్వులు వేయలేదు.

అప్పటినుంచి నందిగూడెం జమీందారు యెటులైనను రైతులను పంట అనుభవించకుండ చేయవలయునను ప్రయత్నములో నుండి అధికారులకు దీనికిగూడ 145 వ సెక్షన్ ఇవ్వమని దరఖాస్తు పెట్టారు. డిప్యూటికలెక్టరు 145 సెక్షను రైతులకు నోటీసుద్వారా గాని, గ్రామములో దండోరా మూలకముగా గాని, తెలియపర్చకుండగానే ఈ భూములకు రిసీవరును నియమించుచు నవంబరు 24 వ తేదీని భూములలోని పంట వేలంవేసినట్లు తెలిసింది. ఈ మస్తగ్రంథము రైతులకు తెలియదు. వారు లోగడ జరగిన సమాచారమును దృష్టిలో పెట్టుకొని కోతలు ప్రారంభించి కుప్పలు వేయుచు మహసూలు ప్రారంభించారు.

దానిమీద ఎవరి రిపోర్టు ఫలితముగానో తెలియదుగాని, అకస్మాత్తుగా పోలీసులు 29 వ తేదీని వెళ్ళి రైతులకు విషయము బోధపర్చకుండగనే సాయుధ రిజర్వుపోలీసులతో బుచ్చంపేట గ్రామసరిహద్దులలో యున్న కళింగడాము దగ్గరికి వెళ్లారు. అప్పటికే సాయంసమయ మయినందున రైతులు స్త్రీలు, పురుషులు పొలమునుంచి ఇంటికి వచ్చుచుండగా పోలీసులు ఒక యువకుని నిర్బంధించి కొట్టుటచే స్త్రీలు గందరగోళపడి రోదనచేయగా పొలములో నున్న మిగత రైతులందరు గుంపుగా పరుగెత్తుకొనివచ్చిరి. బహుశా ఈ పరుగెత్తుకొనివచ్చుట అపార్థముచేసుకొని పోలీసులు తమవద్దనున్న తుపాకులతో 35 సార్లు కాల్చిరనియు, దానివిఫలితముగ కొందరు మరణించిరనియు, ఇది చూచి ఒకరైతు ఒక అలుసువిల్లంబు విడవగా, అది ఫ్రాజెంటు భుజముమీద ఒకటిన్నరఅంగుళము లోతున ఒక గాయము తగిలినది. పోలీసుపార్టీలో మరెవ్వరికి దెబ్బలుతగినట్లు తెలియలేదు. ఇది సాకుగా తీసుకొని పోలీసులు బ్రెన్ తుపాకిని ఉపయోగించి 28 బారులు కాల్చిరి. కాల్పులసమయములో బాధ్యత గల పోలీసు, రెవిన్యూఅధికారులు ఎవ్వరు లేరు. మొత్తము కాల్పులఫలితముగా 5 గురు వెంటనే మరణించుటయు, ఇద్దరకు తీవ్ర ప్రమాదగాయములు తగులుటయు, 4 రకు స్వల్పముగా తగులుటయు సంభవించినది. తీవ్రగాయములు తగిలినవారిద్దరు ఏలూరు జనరల్ ఆస్పత్రిలో చేర్చబడి వారిలో ఒకరికి కాలు తీసివేయబడినది. రెండవవారు ప్రమాదస్థితిలో నున్నారు. ఈ కాల్పుల ఉదంతము అయిన తరువాత రిసీవరులను, గాయపడ్డవారినివదలి పోలీసులుపడలి పోయారు. గాయపడ్డవారు తమంతతామే ఆస్పత్రిలో చేరారు. మరునాడు జిల్లా అధికారులు వెళ్ళి రిసీవరాలనూ పరీక్షకొరకు జంగారెడ్డి గుడెంతీసుకొనిపోయారు.

కోయరైతులు కాంగ్రెసు ప్రభుత్వము వారి పరిపాలనలో ఈ విపాదకరమైన కాల్పులు జరిగినందుకు చింతిల్లుచు అనధికార విచారణ సంఘము నియమించి తమకు న్యాయము చేయవలసినదనియు, చనిపోయినవారికి గాయపడ్డవారికి తగు పరిహారము ఇప్పించవలయుననియు, ఈ దారుణ హత్యాకాండకు కారకులైన అధికార అనధికారులను విచారించి తగు చర్య తీసుకొనవలసినదని కోరుచున్నారు.

అనధికార విచారణసంఘాన్ని నియమించాలి

చెన్నపట్నం, డిసెంబరు 8: బుచ్చంపేట కాల్పులనుగూర్చి విచారించటానికి ఒక అనధికార విచారణసంఘాన్ని నియమించాలని శ్రీ బాపినీడు, అల్లూరి సత్యనారాయణరాజు, గొ. వెంకన్న, వీరమాచనేని వెంకటనారాయణగారలు నేడు ప్రధాని, హోం, రెవెన్యూ మంత్రుల దర్శించి చెప్పిరి.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, వీరన్న పడాల్, భూపతిరాజు సత్యనారాయణరాజుగారలుగూడా రెండు రోజుల క్రితము ప్రధానిని చూచి అనధికార విచారణసంఘమును నియమించవలెననిరి.

శ్రీ బాపినీడు, సత్యనారాయణరాజు ప్రభృతులు ప్రభుత్వమునకు ఒక నివేదికను సమర్పించుచు, కాల్పులు అనవసరముగా న్యాయాధికారిగాని జిల్లా మేజిస్ట్రేటు, ఆర్. డి. గాని లేకుండా జరిపిరనియు, అవసరమైననూ కొంచెం వివేకముతో వర్తించిన నివారించి ఉండెడివారనియు, వెంటనే అనధికార విచారణ సంఘమును నియమించవలెనని తెలిపినట్లు తెలియుచున్నది.

కోయరైతులపై పోలీసు కాల్పులు

నిడదవోలు, డిసెంబరు 8: బుచ్చంపేట కోయరైతులపై పోలీసులు జరిపిన హత్యాకాండను ఖండిస్తూను, అనధికార విచారణసంఘాన్ని నియమించి విచారణ జరిపించవలసిందనీ, హత్యాకాండకు కారణభూతులైన ఉద్యోగులను శిక్షించవలసిందనీ కొవ్వూరుతాలూకా కాంగ్రెస్ కార్యకర్త సమావేశములో తీర్మానించారు. అరెస్టయినవారిని బేషరతుగా విడుదల చేయాలనీ, భూములను రైతులకే అప్పగించవలసిందనీ, పోలీసుక్యాంపును తొలగించవలసిందనీ తీర్మానించారు.

బుచ్చెంపేట కాల్పుల విషయంలో ప్రభుత్వం జోక్యంచేసుకొని ఒక అనధికార విచారణసంఘాన్ని నియమించి విచారణ జరిపించి కోయరైతులకు న్యాయం కలుగజేయవలసిందని చింతలపూడి తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు, పులిపాటి శ్రీరాములు, రైతుకాంగ్రెసు అధ్యక్షుడు వెక్కలపు గంగయ్య ప. గో. జిల్లా రైతు సంఘాధ్యక్షుడు పోలిశెట్టి, సెంట్రల్ కిసాన్ కౌన్సిలు సభ్యుడు నందూరి ప్రసాదరావుగార్లు ప్రకటనలు చేశారు.

పాలంతగాదాలో తుపాకీ కాల్పు

ఒక రైతు మరణం: 5 గురికి గాయాలు

మందాసా, డిసెంబరు 7: ఈతాలూకా కాంగ్రెస్ కార్యదర్శి బి. ఎల్. నారాయణగారు ఇల్లా వ్రాస్తున్నారు: ఇక్కడికి సమీపంలోని జిల్లుండాలో పొలం తగాదావచ్చి ఒక ఆసామి తుపాకి కాల్పుగా ఒక రైతు మరణించడం 5 గురు తీవ్రంగా గాయపడడం జరిగింది. గాయపడినవారిని సోంపేటలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకుపోయియున్నారు.

పరిటాల తాలూకా ఫీ ఎస్టేటు భారత పతాకం

ఖజానాకు పంచాయతీ సేవాదళం కాపలా

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, డిసెంబరు 10: నిజాంరాష్ట్రంలోని పరిటాల జాగీరుకు చెంది కృష్ణా జిల్లా భూభాగంలో ఇమిడివున్న 7 గ్రామాల తాలూకా స్వతంత్ర పంచాయతీ రాజ్యనిర్వహణసంఘం వారు నిన్న పరిటాలలోని తాలూకాఫీసునూ, పోలీసుస్టేషనునూ స్వాధీనపరుచుకొన్నారు.

ఆరెండు కార్యాలయాలపైనా నిజాం ప్రజాస్వాతంత్ర్య సమరసహాయక సంఘ కార్యదర్శి శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు భారతజాతీయ పతాకాలు ఎగురవేశారు. ఆ సందర్భంలో అక్కడ కూడిన హిందూముస్లిం ప్రజల నుద్దేశించి శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి దేవి గారు ఉపన్యసించారు. పంచాయతీ సేవాదళంవారు పోలీసుస్టేషన్లో 19 తుపాకులూ, 1 బ్రెన్ తుపాకీ స్వాధీనం చేసుకొన్నారు. తాలూకాఫీసులోని ఖజానాకు వారే కాపలా కాస్తున్నారు.

హైదరాబాదు పోతున్న మోటారుకార్ల జప్తు

బెజవాడ పోలీసు అధికారులు, కృష్ణా జిల్లా కలెక్టరు ఆర్. ఎస్. మలయప్పగారి ఉత్తరువు ననుసరించి, హైదరాబాద్ పోతున్న 26 మోటారుకార్లనూ, 12 మోటారు సైకిళ్ళనూ ఈవూరు స్టేషన్లో స్వాధీనం చేసుకొన్నారు.

వీటిని ఒక ప్రయివేటు వర్తకుడు, చెన్నపట్నం సమీపంలోని ఆవడిలో వున్న మిలిటరీ డిస్పోజల్సు వారివద్ద కొన్నట్లు తెలిసింది.

చెన్నపురి, డిశంబర్ 9: నిజాం సంస్థానముతో, ప్రజాభిప్రాయానుసారముగా తెగతెంపులు చేసుకొన్న ఏడు గ్రామముల ప్రతినిధులూ నేడు రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారిని దర్శించి ఈ ఏడు గ్రామములను భారతయూనియన్ లో చేర్చుకొనవలసినదిగా కోరిరి.

ఇట్లే కొందరు ప్రతినిధులు సర్దార్ పటేల్‌ను కలియుటకై డిల్లీకిబయల్దేరిరి.



దంతములు శుభ్రపరచుటకు

కోమాల్-ఇది మిల్క్ ఆఫ్ మెగ్నీషియా టూత్ పేస్టు. శాస్త్రీయముగాను పారిశుద్ధ్య సూత్రములకనుగుణముగాను తయారుచేయబడిన కోమాల్-నోటిలోని ఆమ్లములను సమపరిచి, దుర్వాసనకు కారణభూతమైన పండ్లసందులలోని ఆహారపు కొసలుకులను తీసివేయును. ఇది దంతములకు సహజకాంతి చేకూర్చి, మీ నవ్వునకు శోభకలిగించును.

Komal

మిల్క్ ఆఫ్ మెగ్నీషియా టూత్ పేస్టు

కోమాల్ మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్సు లిమిటెడ్.

ఇంపీరియల్ చేంబర్సు, విల్సన్ రోడు, బెలార్డు ఎస్టేట్, బొంబాయి

డిస్ట్రిబ్యూటర్సు: మెసర్సు పి. ఎం. మైకేల్ అండ్ కంపెనీ, 289, చైనాబజారురోడు, మద్రాసు.

సిటీ, మైసూరు, ఆంధ్ర జిల్లాలకు: డబ్ల్యు. వి. నాయుడు అండ్ కో, నెం 9, ఈస్టు వార్డు చిత్రాకులం వీధి, మైలాపూరు - మదరాసు.

విశాఖపట్టణమునుండి రంగూన్ ప్రయాణము

ఎస్. ఎస్. జలదుర్గ విశాఖపట్టణమునుండి రంగూనకు సుమారు ఈనెల 22-వ తేది ప్రాంతములో బయలుదేరును. ఇందులో 1, 2, డెక్ తరగతి ప్రయాణీకులు వెళ్లవచ్చును.

బర్మాకు వెళ్లదలచిన ప్రయాణీకు లందరు, మొట్టమొదట ఆయాసందర్భములను బట్టి, ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్సు విశాఖపట్టణము వారివద్దనుండి, 'ఆక్షేపణలేని' సర్టిఫికెటు గాని, ఇండియన్ ఎమిగ్రేషన్ రూల్సుక్రింద, 14 నెంబరు ఫారములో సర్టిఫికెటుగాని పొంది ఆతరువాత, విశాఖపట్టణములోని బర్మా గవర్నమెంటు ఇమిగ్రేషన్ ఆఫీసరుగారినుండి ఇమిగ్రేషన్ పర్మిటు తీసుకొనవలెను.

ఈ ఇద్దరు ఆఫీసర్లు జారీచేసిన డాక్యుమెంట్ల ఆధారముమీదనే టిక్కెట్లు యివ్వబడును. బుకింగ్సు వగైరాలకు:

ఏ. వి. భానోజిరావు, గరుడ పట్టాభిరామయ్య అండ్ కంపెనీ,
ఏజెంట్లు: సిండియా స్టీం నావిగేషన్ కంపెనీ, లిమిటెడ్.,
'పోర్టు వ్యూ' హార్బరు మెయిన్ గేటువద్ద, విశాఖపట్టణము

ప్రకటన

ఎయిర్ సిలన్

మీద

ప్రయాణము చెయ్యండి.

కంకేసంతురైవద్ద మధ్య మజిలీతో కొలంబో, మద్రాసుల మధ్య 1947-వ సం॥ డిశంబరు 10-వ తేది బుధవారమునుండి నిర్ణీతమైన విమానసర్వీసు నడపుటకు సిలోన్ గవర్నమెంటు ఎయిర్‌లైన్సువారు సంతోషముతో ప్రకటించుచున్నారు.

షెడ్యూలు: రుసుములు.

ఈ క్రింది టైంటేబిలు ప్రకారము సోమ, బుధ, శుక్ర, శనివారములలో సర్వీసు నడుపబడును.

దిగువకు				ఎగువకు		
08.00 A. M.	వదలుట	కొలంబో	చేరుట	4.00 P. M.		
09.15 ,,	చేరుట	కంకేసంతురై	వదలుట	2.45 ,,		
09 35 ,,	వదలుట	కంకేసంతురై	చేరుట	2.30 ,,		
11.05 ,,	చేరుట	మద్రాసు	వదలుట	1 00 ,,		

రుసుములు

కొలంబో	...	కంకేసంతురై	... రు 35/-
కొలంబో	...	మద్రాసు	... రు 85/-
కంకేసంతురై	...	మద్రాసు	.. రు 50/-

(ఒక్కొక్క ప్రయాణీకునకు ఉచితముగా తీసుకొని పోవలసిన సామాను బరువు 44 పౌనులు)

వారు రవాణా చేట్లు కోరినచో పంపబడును.

ప్రయాణీకులు & సరకుల బుకింగులు —

కొలంబో: హెడ్డాఫీసు, సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటు, (టెలిఫోను నెం 3577) లోటస్ రోడ్డు, ఫోర్టు, కొలంబో - 1.

జాఫ్నా: నెం 11, విక్టోరియా రోడ్డు, జాఫ్నా.

మద్రాసు: ఎయిర్వేస్ (ఇండియా) లిమిటెడ్, ఎయిర్వేస్ హౌస్, మౌంట్ రోడ్డు, మద్రాసు. (టెలిఫోను నెం 84344)

(ఎయిర్ సిలన్‌కు చీఫ్ ట్రాఫిక్ ఏజంట్లు)

స్పెషల్ ప్యాసింజరోడ్ - కొలంబో, జాఫ్నా, మద్రాసులలోని విమానాశ్రయములనుండి రాకపోకలకు స్పెషల్ ప్యాసింజరు కోచ్ ఏర్పాటుచేయబడును.

ఎయిర్ సిలన్‌కు చీఫ్ ట్రాఫిక్ ఏజంట్లు

ఎయిర్వేస్ (ఇండియా) లిమిటెడ్

9, మౌంట్ రోడ్డు, మదరాసు.

ఫోను 84344. గ్రామ్సు AIRAID.

దిగువరోట్లలో గూడా

కన్నెమారా హోటల్. ఫోన్ 86194

విమానాశ్రయము, ఫోన్ 80781/5 Extn -23.

ADs



జనరల్ మోటార్సు ఇండియా లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టరు డి మిత్రా.

జనరల్ మోటార్సు ఇండియా లి॥

పనివారికి ప్రత్యేక సినిమా ప్రదర్శనం

జనరల్ మోటార్సు ఇండియా లిమిటెడ్ వారు నవంబరు 15-వ తేదీని తమ ఆఫీసును, ఫ్యాక్టరీ పనివారికి సెలవు ఇచ్చి ఆ రాత్రి మెట్రో సినిమాలో వారికి ప్రత్యేక సినిమా ప్రదర్శన మేర్పాటుచేసిరి. 2800 ఉద్యోగులు ఆ ప్రదర్శనమును చూచిరి. ఆగష్టు 15-వ తేదీన సెప్టెంబరులో జనరల్ మోటార్సు కంపెనీ ఫ్యాక్టరీలో జరిపిన స్వాతంత్ర్యోత్సవము ఫిల్ము తీయబడి, నవంబరు 15-వ తేదీ నాటి రాత్రి సినిమా కార్యక్రమమునందొక భాగముగ ప్రదర్శింపబడెను. స్వాతంత్ర్యోత్సవ సందర్భమున జనరల్ మోటార్సు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు డి మిత్రాగారిచ్చిన ఉపన్యాసము, పనివారికు కంపెనీ చేసిన సత్కారము విందు మొదలగునవి ఆ ఫిలింలో చూపబడెను. సినిమా ప్రదర్శనాంతరము ఫ్యాక్టరీ ఉద్యోగులు, పనివారు డి మిత్రగారికి తమ అభినందనములను తెల్పుచు ఒక వెండిగ్లోబును బహూకరించిరి. ఆ గ్లోబ్ ఒకబొమ్మ మోటార్ కారుమీద అమర్చబడెను. గ్లోబ్‌మీద బంగారముతో భారతదేశపటము తాపటము చేయబడి యుండెను డీ మిత్రదంపతులను పుష్పమాలాలంకృతులను జేసిరి. డీ మిత్రగారు ఉచితరీతిని సమాధానమిచ్చి దాదాపు ఇరువదేండ్లక్రితము జనరల్ మోటార్సు కంపెనీ భారతదేశమున స్థాపించినదాది ఎల్లప్పుడును సంపూర్ణముగ భక్తిశ్రద్ధలతో తోడ్పడుచుండిన పనివారికి తమ ధన్యవాదములు తెల్పిరి.

నోటీసు

తెనాలి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No 196 of 1947.

వాది: పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రి.

ప్రతివాది: మొట్లపెద్ది రామయ్య (తండ్రి వీరయ్య)

ఈ నెంబరు ప్రతివాదివయి వాది ప్లయింటు దాఖలా పరిహారములక్రింద రు 1250-0-0 లు మొత్తమునకు దావా తెచ్చినంతలో ప్రతివాదికి నోటీసు నిమిత్తం 19-12-1947 తేదికి వాయిదా వేయబడింది. గాన ప్రతివాది సదరు 19-12-47 తేదిన ఉదయము 11 గంటలకు కోర్టువారియెదుట హాజరుఅయి తనకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను.

పిల్లలమర్రి పూర్ణానందం, వాది వకీలు.

నోటీసు

బెజవాడ సబ్ కోర్టు ఫయిలు

O. P. 41/44 తీర్పుపైన మదరాసు హైకోర్టులో C. R. P. 647/1946 నెంబరుగల కేసును శ్రీంతి వెంకటరత్నమ్మగారు జాల్మా అవురంగబాదు బిల్లా, నైజాం యిలాకా సయదు అహమదుల్లా సాహెబుగారు S/o సయదు వాహీదులా అను ఆసామి వగైరాలపైన దాఖలుచేసినారు. సదరు కేసును సదరు సయదు అహమదుల్లా సాహెబుగారు స్వయముగా గాని, వకీలును ఏర్పరచుకొని గాని ఎదురు వాదము చేయించుకొనవలయును లేనియెడల ఎక్సుపార్టిగా తీర్పునియ్యబడునను సంగతి యిందుమూలముగా తెలియచేయడమయినది.

కొత్తూరి రామేశ్వరరావు
బిచ్చమనరుగారి అడ్వకేటు.

వేలం అమ్మకము

ఆవడిలోని ఎం, టి. శాస్త్రిజి డిపోవద్ద, ఈనెల 15 నుదలు 18-వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయము 10 గంటలకు ప్రారంభించి, మద్రాసు ఆర్. సి. (డి)ఇన్ స్పెక్షన్సు క్రిందు మద్రాసులోనున్న మెంటు వేలముదారులైన వారి ఇండ్ కంపెనీవారిచే ఫ్యాడ్లు, షెవ్రలెట్, డాడ్జి, సివిలియన్ జీపు, యు. యస్. పికింకిల్సు, 3 టన్నుల్సు 15 cwts. స్టాప్ కార్లు, కార్లు అప్రిక్, హాలస్లి రకము, బస్సులు, మోటార్ స్పేర్లు, సైకిళ్లు, సైకిల్ భాగములు, ఎం. టి. భాగములు, టూలు బేజీలు, ఉపయోగకరమయిన యితర శాల్వేజి అయిటములు వేలములో అమ్మకమగును.

ఎస్టేటు శిస్తు తగ్గింపు బిల్లు

అసెంబ్లీలో చర్చ

చెన్నపట్నం, డిసెంబరు 10: మదరాసు అసెంబ్లీలో ప్రశ్నలకాలానంతరం రెవెన్యూమంత్రి జమీందారీలశిస్తు తగ్గింపు బిల్లును ప్రతిపాదించగా సెలెక్టుకమిటీ నివేదిక సమర్పణానంతరం 15 రోజులలోపున ఆబిల్లును తేరాదని వైద్యనాథఅయ్యగారు తెచ్చిన ఆక్షేపణను స్పీకరు త్రోసివేసిరి. శ్రీ వైద్యనాథఅయ్యగారు సెలెక్టుకమిటీ రిపోర్టు డిసెంబరు 3 వ తేదీని ప్రకటించబడినదనీ, అసెంబ్లీ 17వ నిబంధన ప్రకారం 8 వ తేదీపైన 15 దినాల వ్యవధి తెరువాత రిపోర్టు ప్రవేశపెట్టబడవలెననీ, ప్రకటించబడినప్పుడు సెలెక్టుకమిటీ రిపోర్టు తమిళ, తెలుగు మొదలగు అనువాదాలను ప్రకటించవలెనని 85 వ నిబంధన సూచించుచున్నదనీ, ఈ నియమాలకు విరుద్ధంగా నేడు ఈబిల్లు ప్రతిపాదించబడినందువల్ల ఇది సక్రమంగాలేదనీ ఆక్షేపణలు తెలిపిరి.

బిల్లు చర్చను వాయిదా వేయవలసిందని అబ్దుల్ సలాంగారు స్పీకరును కోరినారు. వైద్యనాథఅయ్యర్‌గారి ఆక్షేపణ సక్రమంగాలేదని ఆర్. వి. స్వామినాథన్‌గారు చెప్పిరి.

తెన్నేటి విశ్వనాథంగారు ఏ శాసనం అనవసరమైన తొందరతో ప్రవేశపెట్టగా దనే ఉద్దేశంతో 17 వ నిబంధన విధింపబడిందనీ, కాని ఇంతవరకూ ఆ నిబంధన అనుసరించబడలేదనీ చెప్పిరి. ప్రస్తుతపు శిస్తు తగ్గింపుబిల్లులో సెలక్టుకమిటీ చాలా సూర్పులు చేసింది ప్రభుత్వం సెలక్టుకమిటీ రిపోర్టుకు చాలా సవరణలు ప్రవేశపెట్టుటకు నోటీసు ఇచ్చింది. ఇంతవరకూ శాసన వివరాలను గురించి ప్రభుత్వం ఒక నిశ్చయానికి రాలేదని దీనివల్ల బోధపడుతున్నది. అందువల్ల ఎస్టేటుభూమి అన్యాక్రాంత నిషేధశాసనంగురించి తొందరపాటుకు చిక్కులకు అవకాశ మీయకూడదనీ ఈబిల్లుకు వ్యవధి నిచ్చుట న్యాయమేనని విశ్వనాథంగారు సూచించిరి.

మహబూబ్ ఆలీబేగ్‌గారు పూర్వ సంప్రదాయాలు న్యాయశాస్త్రాన్ని నిబంధనలనూ అతిక్రమించరాదనిరి. 15 రోజుల తర్వాత తీసుకురావచ్చు అన్న పదము తీసుకురాకపోవచ్చు అన్న అర్థము వచ్చునని. నిబంధనలలోని పదముల కలుపుకొని అర్థము చెప్పుకొన్నచో 15 రోజులలోపల తీసుకురానవసరము లేదనిరి. ఈ విషయమై స్పీకరుకు పూర్ణ అర్థము చెప్పుటకు అధికారము లేదనిరి.

అయ్యదేవర కాళేశ్వరరావుగారు సెలెక్టుకమిటీ తర్వాత 15 రోజుల లోపలగాని, అనంతరమునగాని తీసుకురావచ్చు, లాకపోవచ్చునని యు, కాని ఇది చాలా అతిత్వరితముగా శాసనము కావలసియున్నదనియు, దీన్ని శీఘ్రమే ప్రవేశపెట్టుటకు స్పీకరు తన విచక్షణను వినియోగించవలెననిరి.

హామీద్ ఖాన్‌గారు నిబంధనలు వ్యక్తిగత సభ్యునికి అనుకూలముగానున్నచో స్పీకరు విచక్షణ మెజారిటీకి గాక, వ్యక్తిగత సభ్యునికి అనుకూలముగానే ఇవ్వవలెననిరి.

సభా నాయకులు శాసనసభ నిబంధనలోని 112 వ నిబంధన ఆ నిబంధనను, నోటీసుకు సంబంధించిన ఏ నిబంధనను గాని సడిలిజెయ్యవచ్చునని రి. నిబంధనల చూపి ఏ శాసనమైనా అమలుజెయ్యవచ్చుననియు, ఆ అధ్యాయమునందంతటా లక్ష్యము చేసి ఓటుపట్ల స్పీకరు అధికారములో నున్నదనిరి. శిస్తుల తగ్గింపు అత్యవసరముగావున స్పీకరు తన విచక్షణను న్యాయముగా ఉపయోగించవలెననిరి.

రెవెన్యూమంత్రి కళావెంకట్రావుగారు ఈ బిల్లు ఎన్నో సంవత్సరముల క్రితము రావలసివున్నదనియు, చదువుకొనుము క్రితము అయిన రావలసివున్నదనియు, ఈ నెలలో ఇది చట్టముగాకున్నచో పరిపాలనా దుష్పరిణామ ధర్మమైన అరాచకము రానున్నదనిరి. పేష్కార్ పట్లింపుటకు జనపరిదాకా ఇదివరకే గడువు ఇచ్చి యుండిరనియు, అంతకన్న ఎక్కువ కాలము ఆగుట కష్టమనిరి.

వైద్యనాథ అయ్యగారు ఈ నిబంధనలు మనమే తయారుచేసినవి కనుక సరావాదని ఒక సభ్యుడు తెలిపియుండెననియు అట్టి వ్యాఖ్యానము సబబుగానదనిరి. సభా నాయకుల వ్యాఖ్యానము తప్పనిరి.

[112 వ నిబంధన నోటీసుకు అర్థచెప్పుటకు తెలుపుచున్నదనియు, ఈ విషయమై తప్పు చూపించు ముందుకు శాశ్వతాధారముగాదని స్పీకరు తెలిపిరి. వైద్యనాథ అయ్యగారుగారికి నోటీసు రద్దుచేయు అధికారము తమకుఉన్నదని ఉదయము చెప్పితిరియు, కాని వారు వినలేదనియు, గనుక మరల దానినే ఉద్ఘాటించుచున్నామనిరి దీని, అవ్యవస్థత పాత్రికారికి సంబంధించినదనిరి. మంత్రిగారు బిల్లును తెచ్చుటకు తాము అంగీకరించితి మనిరి]

రెవెన్యూమంత్రి శ్రీ వెంకట్రావుగారు సెలెక్టుకమిటీవారు అట్టే మార్పులు చయ్యమనుటలు చేర్చబడినవనిరి. పర్సంటేజిరేట్లు వారంరేట్లకు వర్తించునని రి. ఇది తాత్కాలికముగానే ఉండునని రి. తగ్గింపు శిస్తులు ప్రభుత్వమే వసూలుచేసి ఖర్చులు మినహాయించుకొనునని రి.

మితాదాయములు, దేవదాయముల ఈనాముల సందర్భమున రైతులకు శిస్తుతగ్గింపు వర్తించినా తాత్కాలికముగా దాన్ని భర్తీచేసి ఈ సంస్థలకు కప్పజెప్పుటకు ప్రభుత్వము ఒప్పుకొన్నదనిరి. పరాయి జిల్లాలనుంచివచ్చి ఇజారాపాడు కొని, మరల ఇంకొకరికి ఇచ్చువారికి ఈ మేలు వర్తించదనిరి.

వైద్యనాథ అయ్యగారు ఈ బిల్లులో ప్రభుత్వముచెప్పినమాట ఎంతమాత్రము విన కున్నదనిరి. జమీందారీలశిస్తు తగ్గింపు పాటకము లేదు. గుదిగుచ్చిన ఈ బిల్లులకు ఈనాముల చేర్చుటయే అన్యాయము మధ్యవర్తులని నిరూపించుటకు ఎన్నికల ప్రణాళిక నిచ్చినదని రెవెన్యూమంత్రిగారు తెలుపుచున్నారు. ఈనాందార్లు మధ్యవర్తులా అన్నది విచారించవలసిన సమస్య. ఎన్. వై. కృష్ణస్వామిగారు వ్రాసిన గ్రంథములో ముస్లిం పాలకులముందు ఈనాందార్లు మధ్యవర్తులుగాలేరని స్పష్టముగ వ్రాసిరనిరి. 50 ఏళ్లు పన్నుకోకుండా అనుభవించినపుడు భూమికి హక్కుదారుడు ఈనాందారైనని తెలుపబడెనని ఉల్లేఖించిరి.

ప్రస్తుతమునకైననూ ఈనాముల మినహాయించవలెనన్నదాన్నిగూడా మంత్రిగారు నిరాకరించిరి. నష్టమును దేవాలయ, ధర్మదాయముల ఈనాముల సందర్భమున పూర్తి పరిహారమిచ్చెదమనిరి. కాని మరల ఆలోచించినపుడు అటుల చేయలేదు. మత, ధర్మదర్శిసు ఈనాములకు మంచి చేతుమని పవిత్ర వాగ్దానముచేసి మంత్రిగారు మరచిరని వైద్యనాథ అయ్యగారనిరి.

రెండుదశాలపాటు అరాచకము తేవలెన్న ఈ బిల్లులో అస్కారము ఉన్నదనిరి, తమిళ జిల్లాలతో రెవెన్యూమంత్రిగారికి ఎంతమాత్రము పరిచయములేదు. 1857 ఫసలీకిముందు ఏర్పాటుచేయబోవు శిస్తుప్రకారము రైతు చెల్లించవలెనని ఏర్పాటుచేసిరి. ఈ గుజస్తశిస్తు నెవ్వరు వసూలు చేసెదరు?

ఫసలీ ఏర్పాటుకు రెవెన్యూమంత్రిగారు ఒప్పుకొనిరిగాని తర్వాత మనసు మార్చుకొనిరని వైద్యనాథ అయ్యగారనిరి.

రెవెన్యూమంత్రి: ఎప్పుడు అన్నాను. నేను అనలేదు.

శ్రీ వైద్యనాథఅయ్యగారు: మీరు ఎన్ని అనలేదు? మన్ని అనలేదని చెప్పలేదు?

శ్రీ స్వామినాథన్: గౌరవ సభ్యుడు అబద్ధములాడుచున్నాడు.

శ్రీ వైద్యనాథ అయ్యగారు ప్రభుత్వములు రివన, వాగ్దానములను, పవిత్ర వాగ్దానముల కాలరాయ రాదనిరి. 'లా' అమలు చేయవలసి వచ్చినప్పుడు న్యాయస్థంభాల న్యాయమును గమనించవలసి ఉండును. ప్రభుత్వము ఆస్తులు కొంటలో తీసిన నిబంధనలు సంబంధములేని ఏ పదిమంది పెద్ద మనుష్యులను అడిగినవూ ఇబ్బంది అనరు. శాసనములను చేయు శాసనసభల ధర్మము విధాయకము హెచ్చుగా నున్నదనిరి.

లాటరీచీటి వేసినట్లు పరిహారము నియమించరాదని వైద్యనాథ అయ్యగారు చెప్పిరి. తాము ఇచ్చిన సవరణలను ప్రభుత్వము ఆమోదించవలసని అర్థించిరి. ఇప్పుడు శిస్తులు పెంచినచిరుతరి వసూలిచో మరల పన్నులు దారి వచ్చుటకు కొన్ని దశలు పట్టును. కొన్నిచోట్ల అప్పులే కోరేలు కోయుచున్నారు. శిస్తుల నిర్ణయిస్తేనో రైతులు శిస్తులు ఎగ్గేయుదురు. అందువల్ల తమ సవరణను అంగీకరించవలెననిరి.

శ్రీ కాళేశ్వరరావుగారు రెవెన్యూమంత్రిగారి ప్రతిపాదనను బలపరచుచూ, సామ్యవాద పద్ధతులు పనిచుటకు తీర్మానించిన కాంగ్రెసు ఆదర్శములు ఈ బిల్లును తెచ్చుట న్యాయముగానున్నదనిరి. జమీందారులు ఉండవచ్చును, పోవచ్చును. ఈనాందారులు ఉండవచ్చు, ఉండకపోవచ్చు ఈ అంశములేవి శిస్తు పెంపులు అంతముగావలెను (నవుడు, నవుడు.) వంటనే మేలుజరుగుట, కృంగి కృశించి, బాధపడుచున్న రైతుకు ఆపదరమనిరి.

ఇట్టి అత్యవసర శాసనమునకు ఎదురు తర్కము చేయుట, క్షుద్రశంకలు లేదీయుట తగదనిరి. గ్రామ్యమునం దంతటకూ సమానమగు శిస్తు విధానము దుండుట తప్పక అవసరము. కోటానుకోట్ల రైతులకోర్కె ప్రకారము ఈ బిల్లును ప్రతిపాదించుట యుక్తముగ నున్నదనిరి. సెలెక్టు కమిటీ వారు చేసిన సూచనలు కొన్ని బాగా లేవనిరి.

7 వ సెక్షనులో చేవ, ధర్మ, విద్యాదాయ ఈనాముల ఎందుకు మినహాయించవలెననిరి. విచక్షణ ఎందుకు చెయ్యవలెన ప్రశ్నించిరి. అట్టి భర్మసంస్థకు వచ్చు నష్టముల ప్రభుత్వము భరింతుమని చెప్పి నప్పుడు ఇది ఎందుకు? ఇది ఇజారాదారులకే పన్తిలుచునని రెవెన్యూమంత్రిగారనిరి.

కాళేశ్వరరావుగారు ఈ బిల్లు "కాందా" లోని పరము "కాందా" లోనికి కారణమనియు, ప్రభుత్వ లీగల్ డిపార్టుమెంటుకు జ్ఞానము కొరవడి ఉండవలెననిరి. ఇజారాదారే గనుక అయిఉట్లయితే బిల్లులో చేర్చి ఉండవలెను. రైతువారీ రేట్లకు శిస్తు తగ్గింపు 1908 లోనే వచ్చియుండవలెను. 1357 ఫసలీకి తగ్గించిన అతిప్రార్థనకు గూడా తగ్గించవలెను. లేనిచో ఆస్తుల క్రయము, పేలపాటలు జగ్గును. చాలా అరాచకము జగ్గును.

శిస్తు బకాయిల సందర్భమున ప్రభుత్వము చేసిన నిబంధన బాగాలేదు. రైతుల పేట వారి క్షేమము నెంచి 7 వ సెక్షను రద్దు చెయ్యవలెననిరి.

అంతటితో సభవారు ఫలహారములకు లేచిరి.

ఫలహారానంతర చర్చ

ఫలహారానంతరము శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు భూమి శాసనములో సెలెక్టుకమిటీలో పలచబడిపోవుచున్నామనిరి. ఈనాందారీలకు లొంగిపోయినట్లు నిబంధనలు తెలుపగలవు. దేముడిపేట కొన్ని ఈనాముల నీ బిల్లునుంచి మినహాయించినారు. ఇంతకన్న బిల్లు సెలెక్టుకమిటీకి పంపన్న బాధుండెడిదనిరి. ఇటుల మినహాయింపులుచేసిన శాంతిభద్రతల కాపాడుట కష్టమగును. శిస్తుల వసూలుచేయు భారమును ప్రభుత్వము తీసుకొనుట ఉభయులకు శ్రేయస్కరమే. కొన్ని ఎస్టేట్లలో రైత్వారీరేట్లకు తగ్గించారు కాని కొన్ని ఎస్టేట్లలో వసుధూపనుగానున్న ఎస్టేట్లలో నిమ్నత్తిప్రకారము తగ్గించెదనుచున్నారు. అనగా మొదట రెవెన్యూమంత్రిగారు వాగ్దానముచేసినదానికి భిన్నమైనది. వెంకటగిరిలో ఎకరానికి రూ. 90 లదాకా శిస్తులు ఉన్నవి. వాటిసంగతియేమి? కాళహస్తిలో ఎకరానికి రూ. 40 ఉన్నవి. మరికొన్నచోటిలో 40-50 ల మధ్య ఉన్నవి. ఈ పరిస్థితులలో మొదటతెచ్చిన బిల్లునే మంత్రిగారు ఉపపాదించుట ఉత్తమముగా తోచుచున్నది. ఒక ఎస్టేటులో పంట మూడోవంతు శిస్తుగా నిర్ణయించారు.

శ్రీ వెంకట్రావు: ఇక్కడ ఉన్న ఎకరాలు ఎన్ని?

శ్రీ వెంకటేశ్వర్లు: ఆవివరాలు నాకు రిపోర్టుమెంటువా రివ్వలేదు.

శ్రీ వెంకట్రావు: ప్రకాశం కమిటీ రిపోర్టులో మీకు కావలసినన్ని దొరుకుతయి.

శ్రీ వెంకటేశ్వర్లు: రాష్ట్రకాంగ్రెసు సభ్యులు రైతులుసంఘాలు రెవెన్యూమంత్రిని బలపరచినపుడు ఈనాందారులు ప్రతిఘటించినపుడు ప్రక్రియ ప్రజకు తెలియకపోలేదు. వస్తుపూపశిస్తులు ఈ ప్రకారముగా అట్టే భరురావు.

మంత్రులు పచ్చు-మంత్రులు పోవచ్చు. సెషల్ ఆఫీసర్ల చేతుల్లో అధికారాలు ఇస్తే వారు నాశనం చేస్తారు. భావ్యగారు ఈబిలుమీద హెచ్చుగా ఏమి చెబుతారో ఎరికి తెలియు?

శ్రీ భావ్యం: అందుకు ఇప్పుడే చేసేమి చెబుతానో వినండి.

శ్రీ వెంకటేశ్వర్లు: ఈ న్యాయవాదులు రంధ్రాన్వేషణ తత్పరులు. విద్యా, ధర్మదాయముల కీరిట డబ్బున్న ధనికులు మినహాయింపులవల్ల లాభాలు అనుభవిస్తారు. [ప్రేక్షకులగ్యాలరీనుంచి:-వినండి. వినండి] ఈ బిల్లు నుంచి దేవ, ధర్మదాయ రైతుల మినహాయించుట వచ్చే బిల్లునుంచి తగ్గించుటకు సూచన యీయని ప్రశ్నించిరి. తక్కు సవరణల అంగీకరించక పోయినా లోట్లను సవరించవలెననిరి. అంతేగాని వైద్యనాథ అయ్యర్, భావ్యంల వలలో పడరాదనిరి.

శ్రీ వైద్యనాథఅయ్యగారు: నాపేరు 108 సార్లు మీరు స్మరిస్తే మీకు విమోచన కల్గుతుంది. (నవ్వు)

మహబూబ్ ఆలీబేగ్‌గారు: ప్రజలకు జమీందారులకు సైతం న్యాయశాస్త్రం ప్రకారం గల హక్కుల రక్షించుట ప్రభుత్వం వారి ముఖ్య ధర్మమనిరి. శిస్తువసూళ్లు చేయు హక్కు జమీందార్లకు లేకుండా జేసి యెడల వారికి తన పరిహారం తప్పక యివ్వవలెను. రైతులకు సహాయపడే నిమిత్తం వారు శిస్తుభారమును ఎంత తగ్గించి నను ఆక్షేపణలేదుగాని జమీందారులకు తదనుగుణ్యమైన రీతిని పరిహారం మాత్రం యిచ్చి తీరవలెను. ఒకరి ఆస్తిని ఎవ్వడు తీసుకొంటారో దాని ఆదాయమును భర్తీ చేయవలసిన బాధ్యతకూడ వహించక తప్పదని చెప్పిరి.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు రైత్వారీ రేట్లను ఎట్లు నిర్ణయించగలరో తెలియుట లేదనిరి. ఈ పాలాతి, ఒకటి రెండు సెక్షన్లు తప్ప మిగతా సెక్షన్లన్నీ కష్టభూయిష్టమూ, వివాదయుతమూ అయి ఉన్నవనిరి. ప్రభుత్వము ప్రకాశంకమిటీరిపోర్టును చూచినట్లయితే అన్ని ఎస్టేట్లలోని శిస్తులు కనిపించగలవనిరి. వాని సమీపంలోని రైత్వారీరేట్లుకూడా ఇవ్వబడినవి. ఆయా జిల్లాల కలెక్టర్లే ఈ అంకెలను ఇచ్చి ఉన్నారు. ఇప్పుడున్న మారిగా జిల్లా అమలుపరుచుట చాలా దుర్ఘటం. సెలెక్టు కమిటీ రిపోర్టులోని సవరణలుకూడా ఈ చిక్కులు తొలగించవు శిస్తురేట్లు నిర్ణయించేదక్షతి పొరపాట్లకో నిండిఉన్నది. బిల్లులో సూచించబడిన అపార పరిశోధనయం తీసుకొని ఏదో కొంతవంతు తగ్గించినట్లయితే సులువుగా పనిజరిగేది. రైతుల బాధలను నివారించు శాసనంలో ఇట్టి చిక్కులుండరాదు. రైతుల శిస్తులను ఏ పద్ధతిని తగ్గించ దలిచినా ప్రభుత్వాన్ని ఆటంకపరచ వీలులేదు.

ఎస్టేటుభూములు సర్వే కానందువల్ల రైత్వారీరేట్లను అమలుపరచవంసాధ్యం. శిస్తు తగ్గింపు కాగితం మీద మాత్రమే ఉంటుంది. బిల్లు ఆశయాలు నిష్ఫలం కాగలవు.

జమీందారీ, రైత్వారీరేట్లు సమానంగానే ఉండాలంటే విశ్వనాథంగారు అంగీకరించరు. కానీ అది ఎట్లు అమలు పరుచుటో తెలియరాదనిరి. వాస్తవంగా జమీందారీ రైతుల శిస్తులను తగ్గించాలనే తమకున్నది. సర్వేకాని భూములల్లో స్పెషల్ ఆఫీసర్లు రైత్వారీరేట్లు ఎట్లమలు పరచవలయని వారక్కడ విచారణ జరిపి రేట్లు నిర్ణయించుటకు విపరీతమైన జాప్యం కాగలదు."

రాష్ట్రం అంతటా శిస్తురేట్ల విధానం ఒకేవిధంగా ఉండాలని చెపుతూ ప్రస్తుతం రైత్వారీకంటె తక్కువరేట్లున్నవానిని ఎందుకు గుర్తుకాదని ప్రశ్నించిరి.

1936 ఎస్టేట్స్ లాండ్ ఆక్టువల్ల ఎస్టేట్లుగా పరిశీలించబడిన మత, ధర్మ ఈనాములలో శిస్తులు తగ్గింపబడవని ఏడవక్రాజులో చెప్పబడింది. ఈసూర్యుకు ఇట్టిఅపవిత్రమైన కుట్రజరిగిందో అని ఒకరు ప్రశ్నించినారు ఇందులో పవిత్రులెవరో తెలియరాదని విశ్వనాథంగారనిరి.

[వైద్యనాథయ్యర్:- నేను అని చెంజ్ఞ చేసెనని] ఈనాములనగా ఏమో ప్రభుత్వానికి తెలియదని తోస్తున్నదని విశ్వనాథంగారనిరి సెలక్టుకమిటీలో సవరణలు కొన్ని గుర్తుద్దేశంతో తేబడినట్లున్నదనిరి.

తరువాతి కోర్టులలో ఈ శాసన వివరములు నాక్షేపించరాదని 9 వక్లాజు సూచించుచున్నది. శాసనములు చేయువారు న్యాయవాదులంటే ఎందుకు భయపడవలెనని ప్రశ్నించిరి. కోర్టుల అధికారములను క్రమంగా తగ్గించుట ఎప్పటికి మంచిదికాదనిరి. 10 వ క్లాజులో శాసనసభ కూర్చులను ప్రభుత్వం భుక్తంచేసుకొనుట యుక్తం కాదనిరి. ఇట్టి వివరాల నెందుకు ప్రభుత్వం తీసుకురావలెనని ప్రశ్నించిరి. జరిగిన సవరణలవల్ల బిల్లు ఉద్దేశములు ఫలించవనిరి. ఉజ్జాయింపు శాంతిమొకటి నిర్ణయించి ఎస్టేట్లలో శిస్తులు తగ్గించినచో సులువుగా ఉండునని బిల్లు ఉద్దేశాలు నెరవేరుననీ విశ్వనాథంగారు చెప్పిరి. జమీందారీ రైతులకు ఉపకారం చేయవలసినచో బిల్లును చాలా సవరణ చేయవలసి యుండునని రి. ప్రస్తుత స్థితిలో ఉన్న బిల్లు అసంపూర్ణమని రి. దానికి బదులు జమీందారీ రద్దు బిల్లునే తిన్నగా శాసనము చేయుట మంచిదని రి. సివిల్ కోర్టులకు, భూమిశిస్తు, భూమి తత్వమునకు సంబంధించి అధికారములేదని ప్రభుత్వము వారనిరి గాని ఇప్పుడు ఎస్టేటులన్నిటిలో క్రింద సివిల్ కోర్టులు వ్యవహారములు చూచుచున్నట్లు నిదర్శనములు చూపిరి.

రజాఖాన్‌గారు బిల్లును బలపరచుచున్నామనుచూ సుంత్రిగారు శీఘ్రగమనమున శాసనము చేయుతొందరలో అసలు బిల్లు ఉద్దేశ్యమునే భగ్నము చేయరాదనిరి.

కె. భావ్యంగారు ఈనాందారు అన్నవాడుగూడా ఏర్ ఎకరములోఉన్న రైతు అనియూ, అతనినుంచి భూమిలాక్కొనుట, ఒకవర్గమునుండి మరియొక వర్గమునకు ఇచ్చుట అనిరి. మత, ధర్మదాయ ఈనాముల మినహాయించినందుకు మంత్రిగారి నభినందించుచూ, అసలు పూర్తిగా జమీందారీబిల్లునుంచి ఎత్తివెయ్యవలెనిరి. విజయనగరము సంస్థానమునకు దిగ్గజ ప్రధాన గ్రామములు గా రైత్వారీప్రాంతములు శిస్తులెత్తివేయగా దేనిని తీసుకుందురని ప్రశ్నించిరి. బిల్లు అమలు అయినాక చాలా లోట్లు ఉన్నట్లు మంత్రిగారే తెలుసుకొనగలరనిరి:

ఎం. ఎ. సలాంగారు బిల్లును బలపరచుచూ, రెవెన్యూమంత్రిగారు లక్షలాది రైతులకు మేలుచేసినందుకు అత్యంతము అభినందించిరి. కాంగ్రెసు అధిష్ఠానము నుండి, చిన్నరాజకీయ పేత్తవరకు రెవెన్యూ మంత్రి ఎదుర్కొనవలసి ఉండును. అందువల్ల ఇది పరిపూర్ణముగా దన్నివిమర్శ నిలువనేరదు. ఇది ఏదో సిద్ధముగా దొరికిన విధానమేనని రెవిన్యూ మంత్రిగారే ఒప్పుకొనిరి. ఈరాష్ట్రములో ఇంత అత్యుత్తమ శాసనము రానేలేదనిరి.

ఈనాములనిషయమై సమగ్రమైన విచారణ జరుగలేదన్నది మంత్రిగారు కొన్ని సవరణలు అంగీకరించుటవల్ల బుజువగుచున్నది. అందువల్ల ఈనాముల మినహాయించుట భేషుగా ఉండెడిది ఏశాసనమునుగాని వెనుకకు వర్తింపజేయుటగాని, కోర్టులు తిప్పించుటగాని ఉండరాదు. రాష్ట్రము నకంతకూ ఒక్క స్పెషల్ ఆఫీసరు నియామకము, చాంద్రాయణమూ; ఎందుకనిరి. రెవెన్యూమంత్రిగారు రైతులకు సహాయము చేయు ఆత్రములో వెనుకకు వర్తింపజేయు సూత్రమును మరల తేవలదనిరి. ఈ ప్రభుత్వము ఎల్లకాలమూ ఉండదనీ, 10 వ సెక్షను క్రింద వ్యవసాయదారులు తీసుకొనుట ఆక్రమదనిరి.

బి. ఎన్. మల్లిఖార్జునరావుగారు ఇజారాదార్లకు యీబిల్లు వర్తింప జేయకపోవడం సబబుకాదనిరి. 1932 సంవత్సరం నుంచి ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్న రైతులలో అధిక సంఖ్యాకులు కౌలుకు తీసుకున్న వారే యనియు, వారలకు యీ శిస్తు తగ్గింపును వర్తింపచేయుని పక్షంలో అనేక వేలమంది రైతులకు యీ బిలు ప్రయోజనం చేకూర బోడనియు పలికిరి. ఈ బిల్లు 2 వ క్లాజు ప్రకారం కొన్ని ప్రాంతాలలో ప్రత్యేక శిస్తు రేట్లు ఉండటానికి అవకాశం కలదు. ఈ విధముగా రయత్వారీ శిస్తు రేట్లలోనే తారతమ్యం ఉండుట రైతులు ఒప్పుకొనెదరుట సందేహమనిరి.

మహ్మద్ ఇబ్రాహీంగారు బిల్లు మూలమున ఏర్పడగల తగాదాలను పరిష్కరించే అధికారము కోర్టులకు లేకుండా చేయుట మంచిది కాదనిరి.

శ్రీ గడ్డం సన్యాసిరావుగారు యీ శిస్తు తగ్గింపు బిల్లులవల్ల రయత్వారీ శిస్తు రేట్లు యీనాయులు జమీందారీ ప్రాంతాలకు వర్తింప జేయవలసి వచ్చినపుడు కొన్ని ప్రదేశాలలో శిస్తు తగ్గడము మరికొన్ని ప్రాంతాలలో ఎక్కువ కావడం సంభవించినచో బిల్లు తాత్కాలికమైనదే యగుటచేత ఇట్టి సరిదిద్దుటను ఒప్పుకోవచ్చునని రి. ఈ బిలు తోబాటు జమీందారీ రద్దు బిలును కూడా త్వరలోనే శాసనసభలో ఆమోదింప జేసి రైతుల కష్టాలను ప్రభుత్వంవారు తీర్చవలెనని పలికిరి.

శ్రీ కే. కక్కడగారు తమిళములో ఉపన్యసిస్తూ బిల్లును బలపరచిరి. ఆయన ప్రసంగం పూర్తికాకుండానే పాయంత్రం 5 గంటలకు సభ మరుసటిరోజుకు వాయిదా వేయబడెను.

జమీందారీ రద్దు బిల్లు

మద్రాసు అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల అనంతరం బేగం అమీరుద్దీన్‌గారు జమీందారీ రద్దుబిల్లును ఒకసారి ప్రవేశపెట్టిన తర్వాత క్రమంగా చివరకు త్రోసివేయుట బ్రిటిషు పార్లమెంటు విధానమునను సరించుచున్నదేనా అని ప్రశ్నించిరి. సభానాయకులు డా॥ సుబ్బరాయన్‌గారు మద్రాసు శాసనసభ అన్ని విషయాలలోనూ పార్లమెంటులననుసరించిందనీ, ప్రభుత్వకార్యక్రమానికి అనుకూలంగా విషయాలు నిర్ణయించబడుచున్నవని చెప్పిరి. ప్రభుత్వం తమ కనుకూలంగా కార్యక్రమము తీసుకొనుటకు వీలుగా సభ్యులు తమ సవరణలు ఉపసంహరించుకొనుటకు ఆశ దనిరి.

బి. ఎన్. మల్లిఖార్జునరావుగారు ఇజారాదార్లకు యీబిల్లు వర్తింప జేయకపోవడం సబబుకాదనిరి. 1932 సంవత్సరం నుంచి ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్న రైతులలో అధిక సంఖ్యాకులు కౌలుకు తీసుకున్న వారే యనియు, వారలకు యీ శిస్తు తగ్గింపును వర్తింపచేయుని పక్షంలో అనేక వేలమంది రైతులకు యీ బిలు ప్రయోజనం చేకూర బోడనియు పలికిరి. ఈ బిల్లు 2 వ క్లాజు ప్రకారం కొన్ని ప్రాంతాలలో ప్రత్యేక శిస్తు రేట్లు ఉండటానికి అవకాశం కలదు. ఈ విధముగా రయత్వారీ శిస్తు రేట్లలోనే తారతమ్యం ఉండుట రైతులు ఒ

నిస్సంశయముగా



సారిడాన్

అన్ని నొప్పులను త్వరగా మానిపించును

మీ పండ్లకు గిబ్స్ డెంటిఫ్రిస్ సేవాదుడు మేలననగా...

సరియైన పద్ధతులు

శిథిలత రానీయక ఆపును

దెబ్బతిన్నయి పళ్లు ఆసేక రోగములకు మూలకారణ మని మీఱుక్టర్ మీరు చెప్పుదురు. పళ్ల కాపుదలకు పురాతనపద్ధతులు అనగా మసిబొగ్గుగాని తదితర మెలు పదార్థములు గాని ఉపయోగించుట వలన. పళ్లపైగీతలుపడి వాటిని తరచు అపాయములోనికి దెచ్చును — గీతలు పడినపన్ను త్వరలో శిథిలత బొందును పళ్లు గీతలుపడకుండ నిరపాయముగతో ముటకై గిబ్స్ డెంటిఫ్రిస్ ప్రత్యేకముగ తయారు చేయబడినది. గిబ్స్ డెంటిఫ్రిస్ వారి సరియైన పద్ధతులకు మాదు కొని మీపళ్లను శిథిలత బొందకుండ కాపాడుకొనుడు గిబ్స్ విషక్రిమి నాశకరమైనది. యింపైన రుచికలది. మరియు మీపళ్లను నిరపాయముగతోమి తెల్లగ నుంచును.



గిబ్స్ చాలకాలము వచ్చును మరియు ఇతర దంతధావన పదార్థముల కంటెను వెంతక్కువ. గిబ్స్ పేలితోఉపయోగించ వచ్చును



గిబ్స్ డెంటిఫ్రిస్

G.D. 16-33 TL — D. & W. GIBBS LIMITED, LONDON, ENGLAND

ప్రశాంతం
నిర్విచారము
సౌఖ్యము
పొందగోరు
మీ భార్య
సుఖస్వప్నము
ఒక పాలిసీ వల్ల
ఫలించును

నేషనల్ యిండియన్
లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ESTABLISHED 1907.
FOUNDED BY

వ్యవస్థాపకులు:
కీ. నక్ రాజేంద్రనాథ్ ముఖర్జీ శి. ఏ., బి. యల్., కే. ఏ. పి. ఓ.
ప్రాస్పెక్టసుకు యేజన్సీ షరతులకు వ్రాయుడు:
మేనేజరు: 9లాల్ బజార్, మస్కిటోల్ బిల్డింగ్స్, కలకత్తా,
లేదా దినవర్తమాన మేనేజర్లను

మద్రాసు ఆఫీసు: 334, తంబుచెట్టివీధి, మద్రాసు.
హైదరాబాద్ ఆఫీసు 1101. సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (దక్కన్).
బెజవాడ ఆఫీసు: బిసెంట్‌రోడ్, బెజవాడ.
ట్యూటికొరిన్ ఆఫీసు: 233. గ్రేట్‌కాటన్‌రోడ్, ట్యూటికొరిన్.
బెంగుళూరు: 2/3. విల్సర్ గార్డెన్ పార్కురోడు, బెంగుళూరు.
ఇండియా అంతటను బ్రాంచి ఆఫీసులు కలవు

NIL-21. A

రామపాదసాగర్ నిర్మాణం అంచనాలు

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

చెన్నపురి, డిసెంబరు 10: వేసవి మద్రాసు అసెంబ్లీలో నంటూరు నరసింహారావుగారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ మంత్రి శ్రీ కన్నపలంగారు రామపాద సాగర నిర్మాణానికి సు 66 కోట్లు ఖర్చు కాగలదని 1945 లో అంచనాదేయబడిందనీ అప్పటి యుద్ధానికి పూర్వపు ధరల్లపై నాటికి 25 వంతులు హెచ్చించి అంచనా వేయబడిందని చెప్పిరి. ఇప్పటికు 127 కోట్లు ఖర్చుపుతుందని అంచనా వేయబడింది అయితే అసలు అంచనాలపైకు దీని నిర్మాణ ఇంగా జరగలేదు. డామునిర్మాణము పూర్తిగా లేయాలైనప్పుడుగాని పూర్తైన అంచనా వేయుటకు వీలుపడదు. అందువల్ల ఏ అంచనా నుంచూగు చేయబడలేదు. ప్రభుత్వం దీని నిమిత్తం ఋణాలు చేసేవిధానం ఇంకా ఆలోచనలో ఉన్నది.

దేశంలో ఆహారం కొరవగా ఉన్నందువల్ల ఇట్టి ప్రాజెక్టులను చురుగ్గా నిర్మించుటకు ప్రభుత్వం యత్నించరాదా అని నరసింహారావుగారు ప్రశ్నించగా చురుగ్గానే జరుగుచున్నవని మంత్రిగారు చెప్పిరి. అయితే ఖర్చుమాత్రమే కాక నిపుణుల కొరత ఒక పెద్ద సమస్యగా ఉన్నదని చెప్పిరి. రామపాద సాగర నిర్మాణ ప్రాంతంలో భూములకు ప్రభుత్వం ఎట్టి ధరలు నిర్ణయించినప్పటికీ కొనుటకు, ప్రభుత్వానికి ఋణాలిచ్చుటకు తూర్పు గోదావరి, విశాఖ జిల్లాలనుంచి అనేకులు సిద్ధపడినట్లు ప్రభుత్వానికి తెలియునా అని దిగువమర్రి రామస్వామిగారు ప్రశ్నించగా తెలియదని మంత్రిగారు చెప్పిరి. ప్రస్తుతపు రేట్లు అంచనాలే ముందు నాలుగైదు సంవత్సరాల్లోనూ ఉండునని ప్రభుత్వం తలచుచున్నదా అని క్రొవ్విడి లింగరాజుగారు ప్రశ్నించగా ఈవిషయమై కూడా ప్రభుత్వం ఆలోచించుచున్నదనిరి. ప్రాజెక్టులో విద్యుచ్ఛక్తి సమైనికూడా తక్కువగట్టినందువల్ల ఖర్చుపురాబడికి మధ్యస్వల్ప పరిమాణమే సూచించబడిన మాట వాస్తవమేనా అని బి. యస్. మూర్తిగారు ప్రశ్నించగా కాదని మంత్రిగారు చెప్పిరి. ధరలు హెచ్చుగా ఉండుటవల్లనే అంచనాలు పెంచబడినవా లేక ఇతర కారణములవల్లనా అని ఇస్మాయిల్‌గారు ప్రశ్నించగా గరజే హేతువని చెప్పిరి.

దేశం అమెరికన్ ప్రశ్నకు సమాధానమిచ్చుచూ అమెరికన్ ఇంజనీర్లను ప్రభుత్వం ఆర్డరుపెట్టుకొందని నియమించిందనీ, ఇంకా నిపుణులను విదేశాలనుంచి తేగలదనీ, కాని సూపర్వైజర్లు యెవరూ దేశాలనుంచి వచ్చుటలేదనీ మంత్రిగారు తెలిపిరి. కేంద్రప్రభుత్వం ధనసహాయం చేయగలదని వాగ్దానం మిచ్చినదా అని రజాఖాన్‌గారు ప్రశ్నించగా ఈ విషయమై కేంద్రప్రభుత్వం యోచించుచున్నదనీ, కేంద్రప్రభుత్వం ధనసహాయం చేయగలదని తాము ఆశించుచున్నామనీ మంత్రి చెప్పిరి. ప్రాజెక్టువల్ల లబ్ధిపొందే ప్రాంతాలలోనే వైతత్వం రుగం చేయవలదా అని సలాంగారు ప్రశ్నించగా అట్టి ప్రశ్న ఇంకనూ రాలేదనిరి. ప్రాజెక్టుకు ప్రత్యేక కార్పొరేషన్ స్థాపించవలసినదా అని కల్లూరి సుబ్బారావుగారు ప్రశ్నించగా ఇంకా ఆవిషయం ఆలోచించలేదనిరి.

1945 ధరలకు ఇప్పటి ధరలు గెట్టింపున్నవా అని ఇస్మాయిల్ గారు ప్రశ్నించగా యుద్ధానికిపూర్వపు ధరలపైన ఇప్పటిధరలునూటికి 3440 వంతులు పెరిగినవనిరి.

సలాం: ప్రాజెక్టునిర్మాణాన్ని జాప్యం చెయ్యాలని ఇట్టియుక్తులు పన్నుచున్నారా? ఇట్టి నిందలవల్ల ఎవరికీ ప్రయోజనం లేదు.

డి. వి. రామస్వామిగారి మరొకప్రశ్నకు సమాధానమిచ్చుచూ ప్రాజెక్టు నవీన్యా అంచనానిమిత్తం ఒక ప్రత్యేక ఉద్యోగవర్గం నిర్మించబడిందని చెప్పిరి. కాని వారిపరిశోధన ఇంకా పూర్తికాలేదనిరి.

చిన్న ఓడరేవులు

కె. టి. కోనప్పలాంగారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ మంత్రి శ్రీ కన్నపలంగారు చెన్నరాష్ట్రంలో 35 చిన్న ఓడరేవులున్నవనిచెప్పిరి. అన్ని కోస్తా రేవులకూ పిట్టనపే. మొత్తం రూ 32,21,000 ఖర్చు అంచనాతో వీనిని వృద్ధిపరచదలచినారు. ఇందులో రూ 8 లక్షలు పైగా కాకినాడ రేవువృద్ధికి ఖర్చుపెట్టబడుతుంది. కలింగపట్నం రేవుకు రూ 16,000, బందరు రేవుకు రూ 15,000 ప్రత్యేకించబడినవి. రేవుల అభివృద్ధి నిమిత్తం పరిశోధనకు భారతప్రభుత్వం ఒక కమిటీని నియమించనున్నది. ఈకమిటీ ముందుగా పశ్చిమ తీరంలో ఒక కొత్త రేవుస్థాపనకుంచి పరిశీలించనున్నది

గుంటూరుజిల్లాలోని బాపట్ల రేవు ముదలనునాని అభివృద్ధికి ఎందుకు ప్రభుత్వం యత్నించుటలేదని కొందరు ప్రశ్నించగా వ్యవధికావలెనని మంత్రి చెప్పిరి.

వెన్నెలకంటి రాఘవయ్యగారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ డాక్టర్ కుగాయలగారు సుప్రపుపంపులను ప్రభుత్వం నిషేధించలేదనీ, పంపులు ఆధారంపై జాబితాను మాత్రం నిషేధించవలసినదనీ తెలిపిరి.

కె. వి. శేషగిరిరావు అమరావతి రాజమండ్రి ప్రశ్నకు ఇనుమును చాటుగా అధికలాభానికి అమ్ముచున్నట్లు యల్. వి. నరసింహారావు (బెజ్జలి) ప్రభుత్వానికి తెలిసిన మాట వాస్తవమే నని, కాని రెండు పౌనుల అయిరు గులాబీలను మాత్రమే అతడు అధికధరకు అమ్మినాడనీ, అధికలాభం తీసుకోవాలనే ఉద్దేశం అతడికి లేదనీ, అతడికి విరుద్ధంగా సాక్ష్యం బలంగా లేనందువల్ల ప్రభుత్వం ఎట్టివ్యతీసుకోలేదనీ అనంతనంబిగూర్ ప్రశ్నకు మంత్రి సీతారామరెడ్డిగారు సమాధానమిచ్చిరి.

వి. రాఘవయ్యగారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ మంత్రి సీతారామరెడ్డిగారు 1944 కు ముందు రిజిస్టరైన పట్టా మర్కకే ఇప్పుడు దేశంలో ఉత్పత్తి అవుతున్న కాగితం ఇవ్వబడుతున్నదనీ, ఇరుగులకు అర్థులకుకూడా ఇవ్వబడుతున్నదనీ, ప్రస్తుతం కాగితం కొరత ఇంకా తీరనందువల్ల ప్రభుత్వ విధానం మార్చబడలేదనీ చెప్పిరి.

తిమ్మనముద్రం పంచాయతీ బోర్డుకు ఇదివరలో అధ్యక్షులుగా జి. పి. వీరయ్యగారు పంచాయతీ ఖజానా నుంచి రు 15,000 అపహరించినట్లు సంతకంలేని పిటిషన్ ఒకటి ప్రభుత్వానికి చేరిందనీ, విచారించగా అది అబద్ధమైనట్లు తెలిసిందనీ మంత్రి చంద్రమౌళిగారు సలాంగారికి చెప్పిరి.

జిల్లాబోర్డులకు ఎన్నికలు జరిగేవరకూ అనధికారులను అధ్యక్షులుగా నియమించు విషయం ప్రభుత్వం ఆలోచించుచున్నదని మంత్రి చంద్రమౌళిగారు ఒక ప్రశ్నకు సమాధానమిచ్చిరి. జిల్లాబోర్డులను రద్దు చేయవలెనని ప్రభుత్వం యత్నించుచున్నదా అని ఇస్మాయిల్‌గారు ప్రశ్నించగా ఆలోచన జరుగుచున్నదనిరి.

నాన్‌గెజిటెడ్ ఆఫీసర్ల సమ్మె నిర్ణయం

ప్రధాని రామస్వామిరెడ్డిగారి రేడియో ప్రసంగం

చెన్నపురి, డిసెంబరు 11: మద్రాసు ప్రభుత్వపు నాన్‌గెజిటెడ్ ఆఫీసర్ల సమ్మె నిర్ణయం యుక్తమైనదని కాదని చెప్పుచూ, వారు సమ్మెచేసే పక్షంలో ప్రజలు ప్రభుత్వానికి సహాయ పడవలెనని ప్రధాని రామస్వామి రెడ్డిగారు నిన్న సాయంకాలము 7.15 గంటలకు రేడియో ఉపన్యాసంలో విజ్ఞప్తి చేసినారు.

గత సంవత్సరాంతంలో మద్రాసు మంత్రివర్గ ఉప సంఘం నాన్‌గెజిటెడ్ ఆఫీసర్ల వేతనాలను హెచ్చించింది. కొన్ని తరగతులవారి జీతాలు మూడింట 50 వంతులు కూడా హెచ్చింపబడింది. ఇదికాక వారి కరువుభత్యాలు హెచ్చింపబడినవి. సెక్రటేరియట్ ఉద్యోగులు ఇటీవలనే సమ్మె చేయగలరని బెదరించి మానిపేసినారు. నాన్‌గెజిటెడ్ ఉద్యోగులందరి కరువు భత్యాలు, ఇంటి అద్దె భత్యాలు విషయమై పునఃపరిశీలింపగలరని ప్రభుత్వం వాగ్దానమిచ్చింది. రాష్ట్రంలో ఆర్థికస్థితి బాగుపడగానే వారి వేతనాల విషయం పరిశీలింపగలరని వాగ్దానమిచ్చినారు. అయినప్పటికీ వీరు డిసెంబరు 15 నుంచి సమ్మెచేయుటకు నిర్ణయించినారు. ఇట్టి ప్రవర్తనను ఏప్రభుత్వము సహింపజాలదని రామస్వామి రెడ్డిగారు చెప్పినారు.

ప్రస్తుతం ప్రభుత్వోద్యోగుల వేతనాల కింద ప్రభుత్వానికి సాలీనా రు. 24 కోట్ల ఖర్చుచున్నది. ఈ సంవత్సరం కొత్తగా మంజూరయిన ఉద్యోగులకు మరొక కోటి రూపాయలు, దేశీయరక్షణదళం, ప్రత్యేక పోలీసుదళాలకు సు 8 కోట్లు ఖర్చుకాగలదని అంచనా చెయ్యబడింది. అక్టోబరు 1948 లో మధ్యని షేధక రాష్ట్రం అంతా అమలు జరుగుటతో కనీవ్యా ఆదాయం మొత్తం 48 కోట్లమంచి రు 30 కోట్లకు తగ్గిపోగలదు. అంటే మొత్తం కనీవ్యా ఆదాయంలో ప్రభుత్వోద్యోగుల జీతాలకింద పరిపోయుచున్న మొత్తం విద్య, వైద్యం, పోలీసు, నీటివసతి, ఇరిగేషన్ పనులపాయాలకు ఖర్చుపెట్టడానికి ఏమిగలదు. వీరిజీతాలకింద 1939-40 లో రు 8, 16,00,000 ఖర్చుయిందని ఇక్కడ గుర్తుంచుకోవాలని ప్రధాని చెప్పినారు.

కేంద్రప్రభుత్వానికి రావలిసిన పన్ను, కట్టమ్ము పన్నులపై ఆదాయం ప్రతిసంవత్సరం హెచ్చుచుంది. అందువల్ల వారు కేంద్రప్రభుత్వోద్యోగుల వేతన నిర్ణయ పరిశీలక సంఘంవారి సూచనలను అమలు పరచడానికి వీలుంటున్నది. కాని రాష్ట్రాదాయం పెరిగి అవకాశంలేదు. పొరుగు చెల్లింపులనిచిన పన్నులు క్రమంగా హెచ్చుతున్నప్పటికీ పొరుగు చెల్లింపుల నిమిత్తం బక్కా కార్యానికిమాత్రం ఖర్చుకు ఫలం లేదు. అందువల్ల ఈరాష్ట్రం అదాయాన్ని బట్టి ప్రభుత్వోద్యోగుల జీతాల పెంచడానికి సాధ్యంకాదని ప్రధాని చెప్పినారు.

ఈసంధర్భంలో వారి సమ్మెనిర్ణయం ఎంతవరకు న్యాయమైనదో ప్రజలే గ్రహించవలెనని ప్రధాని విజ్ఞప్తిచేసినారు. ప్రభుత్వోద్యోగులు ఏ ఇబ్బందులు పడుచున్నప్పటికీ సాధ్యమైనంతవరకు అధికధరలు సుఖమైన జీవనం గడుపుచున్నారు.

నాన్‌గెజిటెడ్ ఉద్యోగులారా సమ్మె చేయకండి తిరిగి విజ్ఞప్తిచేయుచూ, వారు సమ్మెచేసేపక్షంలో ప్రజలే ప్రభుత్వానికి అండగాఉండి పరిపాలన సాగుచున్నట్లు చూడవలెనని ప్రధాని కోరినారు.

మద్రాసు రేడియో

శనివారం, డిసెంబరు 13

మద్రాసు 2: ఉదయం 7-0 స్వాగతం. 7-10 తెలుగులో వార్తలు. 7-20 రికార్డులు. 7-30 కాంత. 8-0 ఇంగ్లీషులో వార్తలు. 8-15 రికార్డులు. 8-30 బాలానందం 9-0 ముగింపు.

మధ్యాహ్నం: 1-0 మహిళామండలి తారాపథం. సినీమా తారలతో పరిచయం. ప్రపంచ విశేషాలు - పట్టిలోండ నిశాలక్ష్మి పచ్చేవారపు విశేషాలు. 1-30 ఇంగ్లీషులో వార్తలు. 2-0 వేణుగానం. 2-5 తెలుగులో వార్తలు. 2-10 వేణుగానం. 2-15 తమిళ కార్యక్రమం. 3-0 ముగింపు.

సాయంకాలం: 4-0 పిల్లలకు (ఇంగ్లీషు) 4-30 రికార్డులు. 5-0 ముగింపు.

సాయంకాలం: 5-30 ఇ. యస్. శ్రీనివాసమూర్తి 6.0 ఇంగ్లీషులో వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు. 6-20 మళయాళంలో వార్తలు. 6-30 గ్రామస్థులకు, స్వాతంత్ర్య యుద్ధాలు - బర్మా 7-15 తెలుగులోవార్తలు 7-30 గ్రంథపరిచయం 7-45 యస్. కృష్ణమూర్తిశాస్త్రి గోటువాద్యం 9-0 ఇంగ్లీషులో వార్తలు. 9-15 పునరాలాపన సౌకర్యాలు, ఇంగ్లీషు ప్రసంగం. 9.30 రేపటి విశేషాలు. (మద్రాసు 1 లో బి. బి. సి. వార్తలు) 9-40 ఆర్కెస్ట్రా 10-0 రికార్డులు. 10-30 ముగింపు.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 11:

వేరుసెనగ: (581 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) మెషిన్ (సేల్స్‌టాక్సుతోసహా) బిన్‌టరు (పాతది) "సమ్మర్" రెడి రు. 186, 138-0-0.

వేరుసెనగనూనె: ఎక్సుమిల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) బజారు "సమ్మర్" రు 290-0-0, 295-0-0 అమందం బజారుడెలివరి ఎక్సుమిల్లర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు కల రు. 345-0-0

కొబ్బరికాయనూనె (89 పౌను కల డబ్బా) రు. 25-0-9,

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ వెల 68-12-0 పెట్లాబంగారు తులం 106-12-0 మూసబంగారు 105-8-0. సీమ వెండి తులం 100-కి (రెడి) 169-8-0 తులం వెండి 1-కి 1-12-0.

న్యూయార్కు దూది

న్యూయార్కు, డిసెంబరు 10: డిసెంబరు 36.62 / నా. జనవరి 36.57/ నా॥ మార్చి 36.52/35.55 మే 36.09 / 36.11 జూలై 34.75/34.78 అక్టోబరు 31.67/31.67 డిసెంబరు 31.02/ 31.02 మార్చి 30.69/ నా. మే 30.24/ నా.

మిడ్లింగ్ హోజరు 37.35
మార్చి (గరిష్టధర) 36.71
(కనిష్టధర) 35.49

ఆరోగ్యం క్రమంగా శిథిలమగుట

బియ్యము, పిండి, ఆటా, చక్కెర, గర్ మొదలైన కార్బో హైడ్రేట్ ఆహారము మితిగాగాని తుదకు సామాన్యముగా నైనగాని తీసికొన్నను శరీరవ్యాపారము మేమీ లేకుండ మెదడుతో పనిచేసినను, మలబద్ధకమేర్పడి, జీర్ణకోశము చెడిపోవును. దీనికి మూలమున ఆరోగ్యము క్రమముగా శిథిలమగును. సామాన్యమైన కార్బో హైడ్రేట్ ఆహారమును తినకుండుటయు నిత్య నిద్రయు.

DIAMOND READY DYERS

Dye your clothes at home at cheapest in fast and shining colours as fine Pink Salmon Green Red Yellow Lavender Chocolate Violet and black Any 16 cakes by V.P. for Rs. 3 only.

DIAMOND SOAP Co., Kalyan.

ఘనసారచందిని

ఎరుపు, తెలుపు, పసిమి, చురుకుగల అందమైనకునువ్వాదులను అందించును. పీసా రు 2-4-0 అనుపానమునకు చందిని అత్తరు పీసా రు 1/- పోస్టేజి ప్రత్యేకం. పి. శ. పి. అండ్ కంపెనీ, ఆయుర్వేదవనాలం. పెరిదేవి. నెల్లూరుజిల్లా.

గనోక్వెస్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసి, రాజమండ్రి



విషనివారకాఫ్రూణ గుళికలైన పెప్సు తీసుకొండి

నోటిలో కారుచూసే పెప్సుబిళ్ల ఔషధ సారములను కలిగిస్తుంది. అని నూటను శమింపజేస్తాయి. సున్నితమైన చర్మపు పొరలు శీఘ్రంగా ఆరోగ్యవంతంగా జేస్తాయి. తీవ్ర నిశ్వాసలో గూడా ఊపిరితిత్తులలోనికి పోయి ఈ ఔషధ సారములు, గొంతుకను, శ్వాసనాళములను ఊపిరితిత్తులను అంటురోగాల బారినుండి కాపాడుతాయి.

కైత్యము, దగ్గులు, జలుబులు, ఇన్‌ఫ్లుయెంజా, బ్రాంకైటిస్, ఇతర గుండెజబ్బులనుండి పెప్సు కాపాడును.

పెప్సు తీసికొనుము.

PEPS

విషనివారక ఆఘ్రాణ గుళికలు

ఎల్లప్పుడు దగ్గర నుంచుకొనుడు. మంచుపర్తకు లంచి పర్దా దొరకును.

ఏజంట్లు: బాదా అండ్ కంపెనీ, సైనియప్పనాయక్ వీధి, పి.టి. మద్రాసు.

ప్రకటన

ఇందుమూలముగా ఇందుకు సంబంధించిన వారికెల్లరకును తెలియబరచునదేమనగా, ఈ కంపెనీయొక్క రిజిస్టర్డు ఆఫీసు, హెడ్డాఫీసులు నెం. 1, అన్సారీ రోడ్డు, దర్యాగంజ్, ఢిల్లీ నుంచి యథాప్రకారముగ పనిచేయుచున్నవి. పంజాబు, పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రము, కాశ్మీరు సంస్థానము, ఢిల్లీ రాష్ట్రము, సింధు, బెలూచి స్థానములనుండి ఇటీవలి కల్లోలములలో వెలిపోయిన కంపెనీ పాలిసీహోల్డర్లు ముందు, ముందు ఉత్తర ప్రత్యుత్తరములకుగాను తమ పూర్తి అడ్రసును తక్షణమే తెలియజేయగోరెదము. పోగొట్టుకొనబడిన లేదా నాశనముచేయబడిన పట్టాలకుగాను క్రొత్త పట్టాలు జారీచేయుట, కాలదోషముపొందిన పట్టాలను, చేయదగినవాటిని, వడ్డీగాని, సదారోగ్య నివర్తనము గాని లేకుండ పునరుజ్జీవింపజేయుట విషయమున మానేజిమెంటు ఇవ్వదలచిన సౌకర్యములకు సంబంధించిన వివరములను కంపెనీ హెడ్డాఫీసువద్ద గాని, దగ్గర ఉన్న బ్రాంచి ఆఫీసు వద్ద గాని తెలిసికొనవచ్చును.

పాలిసీహోల్డరులకు సంబంధించిన ముఖ్యమైన రికార్డులు అత్యధిక భాగము సురక్షితమగు స్థానమునకు చేర్చబడినవనియు, మిగిలియున్నవాటిని తీసికొని వచ్చుటకు సర్వయత్నములు జరుగుచున్నవనియు తెలిసికొన కంపెనీ పాలిసీహోల్డర్లు, ఫీల్డు వర్కర్లు, బ్రాంచీలు సంతసింపగలరు. ప్రీమియము నోటీసులను జారీచేయవలసిన విధి లేకపోయినను ఇంతకు పూర్వ మీ కంపెనీ వీటిని జారీ చేయుచుండెడిది. ఇంకు కవచరమైన కంపెనీ యంత్రసామగ్రి న్యూ ఢిల్లీలో స్థాపించిన వెంటనే వీటిని జారీచేయుట తిరిగి ఆరంభింపబడును. ఈలోపున పాలిసీహోల్డర్లు తమకొరకే ప్రీమియములు, కంపెనీనుండి ప్రీమియపు నోటీసులు రాకుండగనే, సకాలమున చెల్లింపవలెనని సలహా ఇవ్వడమైనది. మెచూరిటీ క్లెయిముల చెల్లుబడి విషయమున, జరుగవలసిన కార్యకలాపములను సకాలమున పూర్తిజేసి యథారీతిని మెచూరిటీ తేదీనాడు కంపెనీ డబ్బు చెల్లింపగలనట్లు మెచూరిటీ క్లెయిముల చెల్లుబడికి మెచూరిటీ తేదీకి ఒక మాసము ముందుగ దరఖాస్తు చేయవలెను.

జైచంద్ జైన్,
జనరల్ మానేజరు,
ది భారత్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్., ఢిల్లీ.

కాశినో టాయిలెట్ పౌడరు

చర్మమునకు శాంతిని, లావణ్యమును ఇచ్చును. ముఖ్యముగా పనిబిడ్డలకు వాడినచో చర్మరోగములను రానీయకుండా కాపాడి మంచిఆరోగ్యమును కలిగించును.

ఒకసారి వాడిన దీని గుణము మీకే తెలియును.

అన్ని షాపులలో దొరకును.

CHANDRA TRADING Co,
93, Acharappan Street,
Madras 1.

అమెరికన్ కెమేరా



ఇప్పుడే వచ్చినది. అమెరికన్ స్టిల్ కెమేరా. పనితీరుగూడ దీనితో మంచి ఫోటోలు తీయవచ్చును. ప్రతి కెమేరాతో తోలుపంచి, 16 ఫోటోలకు ఫిలిములు, ఉచితము. ఖరీదు రు, 21/- పోస్టేజి రు 1/-.

PARKER WATCH CO.
166, Harrison Road, Calcutta

గనేరియా మిక్చర్

సుగరోగములనుగ్గాంటిగాకుమునుపు

సీసా 1-కి రు 3-0-0

దురా మెడికల్‌హాల్, బెజవాడ

లైసెన్సు అవసరంలేదు!



అమెరికన్ మాడల్ పిస్టల్

చాలా తేలికైనది. ఆత్మరక్షణకు మనుషులనికరము కాని అయుధము. ఆరు గుండ్ల రివాల్వరు దీన్ను అమర్చబడినది మనుష్యులు కానీ, అడవి మృగాలు కానీ, ఎంతటివారైనా ధైర్యవంతులైనా, దీని భయంకర శబ్దానికీ, మెరుపుమెట్లు గొలిపే నిర్ఘాతమునకలిగిరించును.

నెం 5555 6666 7777 ఒక్కొకటి
ధరలు: రు 6/8 7/8 8/12 పోస్టుతో

ఎక్స్ట్రా గుండ్లు 4 డజన్లు రు 5/-
రోలు బెల్టు 1-కి రు 5/-
లూబ్రికేటింగు ఆయిల్ సీసా 1-కి రు 1/4.

INDIA TRADING CO, DARSHMPURWA, KANPUR

ఉబ్బసం మందు

విశ్రకోట కొండమూలిక 27 12-47 పూర్ణిమనాడు తీసుకుంటే ఉబ్బసం పూర్తిగా నయమవుతుంది. బాబులు యు గ్లీషులో వ్రాయబడ్డది.

Manager SHIRI CHITRAKUT
Damanashak Ayurvedic Sidh Sewa Ashram,
CHITRAKUT- Banda.

విజయసిందూరము

ప్లీహజ్వరిరియా, క్షయ మ్యాధులను హరించును.

తులము రు 2-0-0

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు- ఏలూరు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty st. Madras.